18	Nizamabad	1	Nizamabad	(28)
		2	Kamareddy	(29)
19	Adilabad	1	Nirmal	(30)
20	Hyderabad	15	Hyderabad	(15)

(శ్రీ ఎస్ వేమయ్య —మలేరియా units లో చాలమంది పర్సనల్ పని చేస్తున్నారు కాని వాళ్ళయొక్క ఉద్యోగ బద్ధత ఉన్నదా లేదా అనేదికూడ అయోమయంగా ఉన్నది అది ఏదైన ప్రభుత్వం ఆలోచనకు ఎచ్చినదా? వాళ్ళలో ఎంతమందిని ఉంచుకుంటారు, ఎంతమంది పైటికి పోతారు అనేది తెలియకుండా ఉన్నది అది ఏదైన చెప్పగలరా?

(శ్రీ వై శివరామప్రసాద్, —తెలియకుండానే ఉంటుంది Temporary department, temporary service permanent service అని ఎప్పుడూ చెప్పలేదు

డా టి వి ఎస్ చలపతిరావు —మలేరియా eradication scheme అనేది advancedCountries లో environmental Sanitation improve అయిన చోట experiment చేస్తున్నారు మన దేశంలో environmental hygienal sanitation చాల lowest ebb లో ఉన్నప్పుడు మలేరియా control కు డబ్బు ఖర్చుచేయడం వృధా కావా? ఆ డబ్బును Sanitation కు ఉపయోగించుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

(శ్రీ వై శివరామ ప్రసాద్ —రెండూ జరుగుతూనే ఉన్నాయి

ఎమ్ రామగోపాలరెడ్డి —మలేరియాతో విముక్తి కలిగిందిగాని దోమలతో విముక్తి కలుగలేదు దానికి ఏమైన ఏర్పాటు చేస్తారా ప్రభుత్వం?

(శ్రీ వై శివరామ ప్రసాద్ —దోమలు carry చేసే మలేరియా germsను నిర్మూలన చెసి మలేరియాను తగ్గించడమే దోమలుకూడ D D T వల్ల immune అయిపోయి resistance power ఏర్పడి చావడంలేదు

College of Physical Education, Hyderabad

577—

*310 (4216) Q —Sri P Anthony Reddy (Ananthapur) —Will the hon Minister for Excise and Prohbition be pleased to state

(*a*) whether the College of Physical Education, Hyderabad, is affiliated to the Osmania University ,

(*b*) whether the members of the staff including the Principal are qualified persons in accordance with the rules of the University ,

(*c*) if not, what action the Govenment have taken to have qualified staff in the college , and

(*d*) whether there is any proposal with the Government to strat Degree Courses in Physical Education in the College of Physical Education ?

The Minister for Excise and Prohibition (Sri M R Appa Rao) —

(*a*) Yes, Sir

(*b*) No Sir, execpt one lecturer appointed under emergency provisions

(*c*) Applications have been called for by the Andhra Pradesh Public Service Commission for the posts of Lecturers and Principal and lists received from the Public Service Commission are under consideration of Government

(*d*) No, Sir

(శ్రీ హెచ్ సీతారామరెడ్డి (ఆదోని) —చాలమందికి hostel లో seats లేకుండా ఉన్నాయి పరాయి జిల్లాలనుంచి వారు చాల యిబ్బంది పడుతున్నారు ఈ hostel యొక్క strength increase చేసేదానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తారా?

(శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు —మీరు representation యివ్వండి తీసుకున్న students అందరికి ఉన్నది

(శ్రీ హెచ్ సీతారామరెడ్డి —చాలమందికి లేదు

(శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు —చూస్తాము

SRI MADANAGOPALASWAMY AND SRI MALLESWARASWAMY TEMPLES, PERALA

578—

546 (3603) Q —Sri J L N Chowdary (Chirala) —Will the Hon Minister for Municipal Administration be pleased to state

(*a*) whether the Government will place on the Table of the House a Statement of lands and house sites acd other properties of Sri Madanagopalaswamy and Sri Malleswaraswamy temples of Perala, hamlet of Chirala and the names of the trustees of both the temples and the financial reports of the temples up-to date ,

(*b*) Since how long the managing trustees of Sri Madanagopalaswamy and Malleswaraswamy temples of Perala, hamlet of Chirala, Guntur District did not submit the accounts of the said temples to the Department and for audit ,

(*c*) if so, what is the action taken thereon , and

(*d*) whether the Government are aware of the fact that the managing trustees have sold away some of the valuable sites of the temples without the knowledge of the Department ?

The Minister for Municipal Administration (Sri A Venkataramaih) —

(*a*) A statement is laid on the Table of the House

(*b*) No Accounts have been maintained by the trustee of Sri Madanagopalaswamy temple from 1-7-1962 So far as Malleswaraswamy temple is concerned, as the income of this temple is between Rs 200/- & Rs 250/-, no accounts and audit are insisted upon in respect of this temple

(*c*) Necessary instructions have been issued to the Assistant Commissioner, Bapatla to take action to get the accounts audited by the Departmental officer

(*d*) The answer is in the negative.

(ఎ) స్టేట్ మెంటు సభాసమక్షములో ఉంచబడినది

(బి) 1-7-1962వ తేదీ నుంచి (శ్రీ) మదనగోపాలస్వామి దేవస్థానమునకు ఎట్టి లెక్కలునులేవు (శ్రీ) ముల్లేశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించి ఈ ఆదాయము రు 200, రు 50 మధ్య ఉండడంవల్ల ఈ దేవస్థానం విషయంలో ఎట్టి లెక్కలను ఆడిట్ను కోరడములేదు

(సి) బాపట్ల అసిస్టెంట్ కమిషనరుకు అవసరమైన ఆదేశాలు యివ్వడం జరిగింది

(డి) లేదండి

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Statement of lands and house sites and other properties of Sri Madanagopalaswamy and Sri Malleswaraswamy temple, Perala Hamlet

Lands

Sri Madanagopalaswamy Temple	35	73
Sri Punugu Ramalinga Malleswaraswamy Temple	12	93

House Sites

Sri Madanagopalaswamy Temple	Nil
Sri Punugu Ramalinga Malleswaraswamy Temple	A small portion of the extent of Ac 12-93 Cts referred to above is fit for house sites

Other Property

Sri Madanagopalaswamy Temple Sri Punugu Ramalinga Malleswaraswamy Temple	Nil

Trustees

Name of Temple	Name of Trustees
Sri Madanagopalaswamy Temple	There is one hereditary trustee by name Sri Jakka Papayya Setty There is no trust Board for the Temple at present
Sri Punugu Ramalinga Malleswaraswamy Temple	Sri Palamati Venkataswamy and Sri Palamarthi Yelamanda Setty are hereditary trustees in rotation.

Financial Reports

Sri Madanagopalaswamy Temple

INCOME & EXPENDITURE STATEMENT FOR THE FASLI 1370
(from 1-7-960 to 30-6-1961)

Income		Expenditure	
Opening Balance	516-30	Temple repairs (Cement plastering & Bommakattu and painting etc)	1,823-33
Makthas	1,040-99	Miscellaneous	69-55
Rents	20-00	Current Charges	165-96
Donations	2,971-12	Festivals & Poojas	1,178-51
Advance by trustee	72-50	Taxes and Cess	205-82
		Vahanas	596-69
		Salaries of archakas	315-00
		Closing balance	295-79
	4,650-65		4,650-65

INCOME AND EXPENDITURE STATEMENT FOR FASLI 1371
(From 1-7-1961 to 30-6-1962)

Income		Expenditure	
Opening balance	295-79	Petty Expenses	50-51
		Pleader's fee	15-19
Makthas	510-00	Miscellaneous	59-50
		Vasthu Vahanas	720 37
Donations	1,084-00	Postage	6-27
		White Washing	11-25
Advance by Trustee	666-00	Cloths	23-25
		Electricity	265-80
Sales Profits	31-25	Utsavams	582-70
		Revenue Cist etc	279-03
Rent (sites)	92-50	Salaries of Archakas	246-00
		Closing balance	420-17
	2,679-54		2,679-54

Sri Punugu Ramalinga Malleswaraswamy Temple —As the income of this temple is in between Rs 200/- and Rs 250/- and has the Temple is treated as a minor one no accounts and audit are insisted upon in respect of the temple

Section Officer.
Home (Endowments I) Section.

శ్రీ జె ఎల్ ఎన్ చౌదరి —మదనగోపాలస్వామి దేవాలయానికి ఆస్తులు nil అన్నారు అద్దెలక్రింద చాల డబ్బు వస్తున్నది తరువాత electricity ఖర్చులు చాల దారుణంగా ఉన్నాయి మంత్రిగారి యింటికి కూడ అంత ఉండదేమో! పైగా 20, 30 సంవత్సరాలనుంచి ఉన్న ఆదాయాన్ని యిందులోచూపకుండా, ప్రభుత్వానికి స్వాధీనం చేయకుండా ఉన్నది అందువల్ల ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే దానికి ప్రయత్నాలు చేశారు?

శ్రీ ఎ వెంకట్రామయ్య —చక్కగా పరిశీలించి దానికి తగిన చర్యలు తీసుకుంటున్నాము Electricity establ shment వగైరా ఖర్చులు మాత్రం ఎక్కువగా ఉన్నాయి మిగతా విషయాలు, వాటన్నిటిని గురించి పరిశీలిస్తాము అని మనవి చేస్తున్నాను

HONORARIUM PAID TO THE TRUSTEE OF SATYANARAYANA TEMPLE, ANNAVARAM

579—

677 Q —*Sri Vavilala Gopalakrishuayya* —Will the hon Minister for Municipal Administration be pleased to state

(*a*) whether the honorary trustee of Sri Veera Venkata Sathyanarayana Temple of Annavaram, East Godavari District is being paid any honorarium,

(*b*) if so, how much per mensem ,

(*c*) whether the Government have written off any loans given to the Ex-trustee and the existing trustee ?

Sri A Venkatramah —

(a) The answer is in the affirmative

(*b*) Rs 600/- p m

(*c*) The answer is in the negative

(ఎ) చెల్లించబడుచున్నది

(బి) వెలకు రు 600 00 లు

(సి) లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఆ కుటుంబానికి డబ్బు లేకనా, ఎందుకని pay చేస్తున్నారు?

శ్రీ ఎ వెంకట్రామయ్య —కుటుంబానికి డబ్బు లేకపోవడమనే ప్రశ్న కాదు వంశపారం పర్యంగా ట్రస్టీ గావస్తున్నప్పుడు ప్రతి రోజు వారు నిర్వహించవలసిన కార్యక్రమాలుంటాయని honorarium గా యివ్వడం జరుగుతున్నది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అట్లాగే యివ్వడు రాష్ట్రంలోని యితర దేవాలయములో ఎక్కడయినా యిస్తున్నారా?

శ్రీ ఎ. వెంకట్రామయ్య —ఇతర దేవాలయాల ప్రశ్న యిందులో ఉద్భవించదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం —'ఉదృవించదు' అంటున్నారు ఈ ప్రశ్న అడిగినప్పుడే అన్ని విషయాలు పరిశీలించివుంటారు కొంచెం, కాగితాలను చూసి చెప్పమనండి మరెవరికైనా యిదే విధంగా యిస్తున్నారా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —నాకు తెలిసినంతవరకు యివ్వడంలేదు

శ్రీ కె గోవిందరావు —ఆ ట్రస్టీగారి పేరు ఏమిటండి?

శ్రీ ఎ వెంకట్రామయ్య —గోపాలరావు

శ్రీ ఎ సర్వేశ్వరరావు —వారు ఎక్కువకాలం మద్రాసులో వుండి ఈ వ్యవహారాలు నిర్వహిస్తూవుంటారా, అన్నవరంలో వుండే నిర్వహిస్తారా? ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —అన్నవరంలోనుండే నిర్వహిస్తారని ప్రభుత్వానికి తెలుసు

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —నెలకు 600 రూపాయలు యిస్తున్నామని మంత్రిగారు యిప్పుడే చెప్పారు సంవత్సరానికి యీ దేవాలయానికి ఎంత ఆదాయం వస్తున్నది?

శ్రీ ఎ వెంకట్రామయ్య ,—సంవత్సరానికి ఏడెనిమిది లక్షలు ఆదాయం వస్తుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మద్రాసు యితర చోట్లకు వెడుతూ వుంటారు తప్ప ఆయన ఎప్పుడూ దేవాలయానికి వెళ్లారు డిపార్టుమెంటు తరఫున వేసిన గుమస్తాలు వుంటారు ఎక్కడా యివ్వని విధంగా ఆరువందల రూపాయలు యిక్కడ ప్రత్యేక ప్రాధాన్యం చూపించి యిస్తున్నారా, ఉదారత్వంతో యివ్వాలని యిస్తున్నారా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —హెరిడిటరీ ట్రస్టీగా వున్న యీ దేవాలయానికి సంబంధించి మొదట తీసుకుంటున్నప్పుడు ఆ విధంగా అగ్రిమెంటు అయి వుంటుందని ఊహించి నేను మాట్లాడుతున్నాను

శ్రీ వి రామారావు (చేవెళ్ల) —ఈ ఆరువందల రూపాయలు అక్కడ పూజా పునస్కారాలకు వుపయోగిస్తున్నారా, లేక స్వంతానికి ఉపయోగిస్తున్నారా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —ఆయనకు honorarium గా యిచ్చిన తర్వాత ఆయన దానినేవిధంగా వుపయోగించుకుంటున్నారో ఎట్లా చెప్పగలం

శ్రీ యం పిచ్చయ్య —ఈ విధంగా honorarium యూనిఫారమ్‌గా యివ్వడం విషయమై యూనిఫారమ్‌గా రాష్ట్రం మొత్తానికీ సంబంధించి రూల్సు, రెగ్యులేషన్స్ ఏమైనా వున్నాయా, లేక ప్రభుత్వం చిత్తంవచ్చినట్లుగా ఎవరికి బడితే వారికి కావలసినంత గ్రాంట్లు యిస్తున్నాదా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —రాష్ట్రం మొత్తానికి సంబంధించి అటువంటి దేమీలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఏ పరిస్థితుల దృష్ట్యా వారికి ఆ విధంగా ఆరువందల రూపాయలు యివ్వవలసి వస్తున్నదో ఆలోచించారా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —పరిశీలిస్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ప్రశ్న స్పెసిఫిక్‌గా వేయడం జరిగింది ఇప్పటికే యింకా పరిశీలిస్తాం అంటే ఎలా?

శ్రీ ఎ వెంకట్రామయ్య —Honorarium యిస్తున్నారా? అని ప్రశ్న అడిగారు ఎందుకు యిస్తున్నారని ప్రశ్నలో లేదు వారడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను

మిస్టర్ స్పీకర్ —ఆ విషయంకూడా తెలుసుకుని, you please supply the information to the Members

శ్రీ టి కె ఆర్ శర్మ —ఈ ట్రస్టీషిల్‌కు సంబంధించిన అగ్రిమెంటులో వుందేమో అని చెబుతున్నారు ఏ పరిస్థితుల దృష్ట్యా ఆయనకి 600 రూపాయలు యివ్వవలసి వస్తున్నదో పరిశీలించి ఆ సమాచారం Table పై పెట్టించవలసిందిగా కోరుతున్నాను

Mr Speaker —You can place the information on the table of the House

HOUSE SITES TO HARIJANS OF POTHAPOLU VILLAGE

580—

*236-A (3939) Q —*Sri S Vemayya* —Will the hon Minister for Social Welfare be pleased to state

(*a*) whether S No 786 measuring 12 acres of Pothapolu village, Madanapall taluk, Chitoor District was granted to the Harijans of the village for purpose of house sites, for which the Harijans have been applying for the last 5 years, and

(*b*) if not, the reasons therefor ?

Smt T N Sadalakshmi —

(*a*) & (*b*) Award has been passed in this case Land will be allotted to Harijans after approval of the lay out sketches by the Director of Town Planning The Collector, Chittoor is pursuing action

శ్రీ యస్. వేమయ్య —'ఆ పద్దు పాస్ అయింది' అన్నారు పాస్ అయిన తర్వాత సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు రెవిన్యూవారికి వది లేస్తున్నారు House sites కు సంబంధించి పట్టాలు యివ్వడం ఆలస్యం అయిపోతున్నది ఈ కార్యక్రమాన్ని expedite చేయడానికి ప్రత్యేకమైన instructions ఏమైనా పంపిస్తారా?

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి —ఇది టౌన్ ప్లానింగ్ ఆఫీసులో వున్నది

శ్రీ యస్ వేమయ్య —ఇది ఎన్ని కుటుంబాలకు సంబంధించి, cost of acquisition ఎంత?

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి —ఒక ఎకరం, పన్నెండు కుంటలు

శ్రీ యస్ వేమయ్య —cost of acquisition ఎంత?

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి —ఆ information లేదు వారు ప్రశ్నలో అడగలేదుకూడా

Mr Speaker —Questions and answers are over

PAPERS LAID ON THE TABLE

AMENDMENTS TO THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION REGULATION, 1963

Sri K Brahmananda Reddy — I beg to lay on the table a copy of Notification issued with G O Ms No 1493, General Administration (Services-A) dated 21-12-1963 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause (5) of Article 320 of the Constitution

I further beg to lay on the Table a copy of Notification issued with G O Ms No 1499, General Administration (Service-A), dated 24-12-1963 making an amendment to the Andhra Pradesh Public Service Comission Regulations, 1963 in accordance with clause (5) of Artcle 320 of the Constitution

Mr Speaker — Papers laid (Paise) These papers must have been placed on the Table of the House in March and June Session But they have not been placed on the Table of the House in June When I called for an explanation, the explanation offered by the Assistant Secretary was that he took three months for getting the orders of the Chief Minister for laying these papers again on the table of the House

Sri K Brahmananda Reddy — I will look into it, Sir

Mr Speaker — The explanation is that the Office took three months for getting the orders of the Chief Minister for laying the papers on the Table of the House Now please look into it and if necessary, take action It would have been placed in June Session They have first placed in March Session and they have not been placed in June Session Now again they are being placed on the Table of the House With regard to both you inform

Sri K Brahmananda Reddy — Yes Sir, I will inform

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — దీనితోబాటుగా యింకొక విషయం కూడా వున్నది Table పై papers పెట్టిన తర్వాత చర్చకు మాకు అవకాశం ఉంటుంది మేము నోటీసులు యిస్తున్నాం నేను మూడు నోటీసులు యిచ్చాను 15 రోజులకుముందు యివ్వాలి ఇంక అవి ఎప్పుడు డిస్కషన్‌కు వస్తాయో అనలు తెలియడంలేదు ఆ విషయం ఆలోచించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను లేకపోతే పిటివల్ల ప్రయోజనమేమి వుండదు

Mr Speaker —Papers to be laid on the Table of the House by Dr M Chenna Reddy, Minister for Finance

AMENDMENT TO THE ANDHRA PRADESH WEIGHTS AND MEASURES (ENFORCEMENT RULES, 1958)

Dr M Chenna Reddy — I beg to lay on the table a copy of the amendment to the Andhra Pradesh Weights and Measures (Enforcement) Rules, 1958 as required by Sub-Section (4) of section 45 of the Andhra Pradesh Weights and Measures (Enforcement) Act, 1958

PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION

Sri E Ayyapu Reddy —I beg to present the report of the Committe on Subordinate Legislation (1963-64) (Third Report of the Third

Legislative Assembly) Sir Only 10 copies are placed in the Library Speaker, Sir, may I also bring to your kind consideration the necessity to slightly amend the present rule The period of the Committee expires by to morrow, the 28th and within the period we could not get the report printed because the Committee cannot exist after tomorrow With regard to other Committees, Sir,they continue till the newCommittees are formed There is no such provision so far as this Committee is concerned Therefore, Sir, I request you to see that the rule with regard to the Subordinate Legislation Committee is amended so that if it is continued till the new Committee is constituted, it will facilitate the printing of the report I also understand that the printed reports will be supplied to the members before this sitting is over

Mr Speaker — Report presented

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — తక్కిన స్టాట్యూటరీ కమిటీస్, ఎస్టిమెట్సు కమిటీ, పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ ఏప్రిల్ ఫస్టుతో ప్రారంభమై బడ్జెట్ సెషన్‌తో పూర్తి అవుతాయి ఇది మాత్రం మధ్యలో ప్రారంభమై మధ్యలో పూర్తి అవుతున్నది ఎందువల్ల యీ విధంగా జరుగుతున్నదో నాకు తెలియడంలేదు రూల్సులో ఎక్కడా లేదు వారు చెప్పిన point కూడా నిజమే కాని యీ విధంగా ఎందుకు మధ్యలో వస్తున్నారో నాకు అర్థంకావడం లేదు

Mr Speaker — I too do not know myself I will find out

Sri E Ayyapu Reddy — We could not get the committee elected within one sitting and thetefore the Committee was elected at the next sitting

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re The situation that has arisen due to the opinion of the Supreme Court relating *to the Legislature* and Judiciary

Mr Speaker — Sri Vavilala Gopalakrishnayya has given notice under Rule 74, which reads— I wish to call the attention of the Hon'ble Minister for Law and Legislature Affairs with regard to a matter of public importance following the situation wich has arisen on account of the opinion of the Supreme Court relating to the Legislature and Judiciary" Have you anything to say about it? I am not allowing it I am just hearing you

Sri Vavilala Gopalakrishnayya — Let me hear the Law Minister It is not a statement as to what the Government proposes to do in this matter

The Minister for Law(*SriP V Narasimharao*) —Sir,in the first place we have requested that a copy of the opinion given by theSupremeCourt may be transmitted to this Government I believe that the copy has not yet been received The Central Government also are therefore aware of

the matter and they are applying their mind as to what is to be done in the light of the opinion I suggest Sir, that we should also examine it on the same lines Naturally we cannot take any unilateral decision or anything on it It would have to be considered after pooling wisdom of all the Legislatures plus the Parliament of India I wish that we should participate in that thinking process So, at an early date we would like to get a copy

Mr Speaker —I have received five copies I remember I have got two copies One or two may be placed in the Library I will see that one copy is communicated to you to morrow or day after In fact I have received it one month back

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — కాపీ లేదంటే నేను యిద్దామనుకున్నాను దానిని గురించి తాము చెప్పినది బాగానేవుంది ఇక, దీనిని గురించి ఇతర రాష్ట్రములలో—యు పి , పంజాబులలో— కమిటీలు వేశారు సెంట్రలు లా మినిష్టరుగారు ఇటువంటి వాటికి సంబంధించి హైకోర్టుకాకుండా క్రింది కోర్టులు తీసుకోకుండా ఒక బిల్లు తెస్తే బాగుంటుందేమో అన్నారు అసలు దీనినే మార్చవలసినదని మొదట లోకసభ స్పీకరుగారు చెప్పారు ఆ పరిస్థితులలో మనం non-entity గా కూర్చునివుంటే న్యాయంకాదు మనంకూడ ఒక కమిటీ వేసినట్లయితే అందరూ ఆలోచించి చేయడానికి వీలవుతుంది కనుక ఒక కమిటీ వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

Mr Speaker — I do not think the time has come for it That is why I have disallowed your notice The reasons are these The issue which has arisen is engaging the attention of the Constitutional experts as well as the enlightened public I do not consider it desirable for our State Government to take it separately and get it examined The matter is going to be discussed in the next Conference of the Presiding Officers of the Legislatures at Bombay in the first week of January, 1965 Till then, it is better to watch the public reactions and then get the whole issue thoroughly discussed in the light of the views expressed by the various individuals and Institutions in the country, and a decision taken which however will carry weight with this ultimate decision I consider it is not proper to debate in this House for the present and to express any opinion thereof for the present

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —ఆల్ లిడర్సుకు సంబంధించిన సమావేశం జరపాలని ఆలోచిస్తున్నారు ఆ విషయంలో మనం కూడ ఆలోచనచేస్తే బాగుంటుంది

Mr Speaker —That we can consider separately

GOVERNMENT BILLS

The Andhra Pradesh Gift Goods (Prevention of Unlawful Possession) Bill, 1963

Mr Speaker —Now we take up the Andhra Pradesh Gift Goods (Prevention of Unlawful Possession) Bill, 1963

Sri Vavilala Gopalakrishnayya —Yesterday, I think, this bill was moved.

Sri K Brahmananda Reddy —Was it formerly moved ?

Sri Tenneti Viswanatham —It was not formerly moved but before he moves, I shall just ask him

Sri Vavilala Gopalakrishnayya —He has not gone through it.

Sri K Brahmananda Reddy -I move, Sir, that the "Andhra Pradesh Gift Goods (Prevention of Unlawful Possession) Bill, 1963 be read a first time

Mr Speaker —Motion mvoed

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇది చాలా షార్ట్ బిల్లు దీని ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో బాగా చెప్పబడింది కేర్, యూనిసెఫ్ మున్నగు ఆర్గనైజేషన్స్ మిల్క్ పౌడరు, ఇతర ఆర్టికల్స్ స్కూల్సు, చిల్డ్రన్‌కు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు ఇవి పంపిణీ చేయడంలో అక్కడక్కడ కంప్లైయింట్స్ వస్తున్నాయి పిల్లలకు ఉపయోగించకుండా అ పదార్థాలను ఇతరులకు అమ్ముకుంటున్నారనే కంప్లైయింటు వున్నది దానిని ప్రివెంట్ చేయడానికి తెచ్చిన బిల్లు యిది ఇటువంటి బిల్లును మదరాసు రాష్ట్రంలో 61–62 లోనే పాస్ చేశారు ఇటువంటి బిల్లే కాకపోయినా ఒక అనాలగస్ బిల్లు మహారాష్ట్ర శాసనసభకూడ పాస్ చేసింది వేరియస్ ఆర్గనైజేషన్స్ యిచ్చే గిఫ్ట్ గూడ్స్-సేల్, ప్రజీజికి-కొంచెం మాల్ ప్రాక్టిసెస్ అక్కడక్కడ జరుగుతున్నాయని వింటున్నాము దానిని కర్టెయిల్ చేయడానికి వీలుంటుందని తెచ్చిన బిల్లు యిది, విశ్వనాధంగారు చెప్పారు ఆ క్లాజుకు నాఅమెండుమెంటుకూడ ఒకటున్నది మిల్క్ పౌడర్, వెజిటబుల్ కుకింగ్ ఆయిల్, పీబీన్స్ పిట్-ఇవన్నీ ఇంక్లూడ్ చేయాలని అమెండుమెంటు కూడ వస్తోంది విశ్వనాధంగారు రైస్ ఎట్లా, అన్నారు ఆ రైస్ స్పెషల్ రైస్

That is not the ordinary 'rice' that we grow here Even so Sir, during the consideration of that clause, if hon'ble Members have any objection for the inclusion of that word rice' there, we can consider it I have no objection to delete, if necessary

(శ్రీ తెన్నేటి విశ్వనాధం —రైస్ వరకు బాగానే వున్నది అంతవరకు సంతోషం వచ్చే గిఫ్ట్ గూడ్స్ అన్నీ కూడ స్మాల్ కంటెయినర్స్‌లోరావు, bulk లో వస్తున్నవి ఆ గూడ్స్ కేవలం గిఫ్ట్ కిందనేకాక ఇంపోర్టుకూడ చేస్తున్నాము ఇతర పర్పసెస్‌కోసం కూడ వస్తున్న ఆర్టికల్స్ అవి ఈ ఆర్టికల్స్ ఎవరి పొజెషనులోనైనా వున్నట్లయితే వారు దోషులని భావిస్తాము వారు దోషులు కాదని ప్రూవ్ అయ్యేవరకు అని అంటున్నారు బిల్లు ఉద్దేశం మంచిదే గిఫ్ట్స్‌కోసం వచ్చిన ఆర్టికల్స్ దుర్వినియోగం కాకూడదనేది మంచిదే గిఫ్ట్ ఆర్టికల్స్ స్మాల్ కంటెయినర్స్‌తో, వారి ముద్రతో వచ్చే ప్యాకెట్లు చేసినట్లయితే అవి ఎక్కడైనా దొరికితే అవి స్టోలెన్ ఆర్టికల్స్ అని ప్రెజ్యూమ్‌చేస్తే బాగుంటుంది కారన్ మీల్ కూడ వస్తున్నది మనంకూడ తెప్పించుకుంటున్నాము ఫ్రడగ్స్ వస్తున్నవి నిన్న చూడగానే రైస్ కనిపించింది అది స్పెషల్ అంటున్నారు అమెరికన్ రైస్ వస్తున్నది ప్రతిసంవత్సరం కూడ అమెరికన్ రైస్ తెస్తున్నేవున్నాము అమెరికా నుండి రెండుమూడు రకాల రైస్ వస్తోంది వీటిని పోల్చుకోవడం కష్టం

ఏ హెడ్ కానిస్టేబిలో వెళ్ళి రైస్ వుంది డ్రగ్ వుంది అనవచ్చు గిఫ్ట్ పార్సిల్ స్పెషల్ కంపెనియిన్ర్స్‌లో, స్మాల్ కంపెనియిన్ర్స్‌లో-కేర్ వాటితోచెప్పి-వచ్చే ఏర్పాటు చేసట్లయితే, ఇవి పెట్టినా సవ్యంగా అమలు అవుతుంది కాని లేకపోతే హరాస్‌మెంటుకే వీలవుతుంది తప్ప మరొకటి కాదు కాబట్టి దీనిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను

(శ్రీ పి రాజగోపాలనాయుడు —అధ్యక్షా, ఈ బిల్లు తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది ఇతర దేశాల నుంచి gift గా పంపుతున్న వస్తువులను misuse చేస్తున్నారనే అపవాదు-అది సత్యంకూడా-ఉండడంవల్ల ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చింది విశ్వనాథం గారు చెప్పినదానితోబాటు ఒకటి చెప్పవల ఉన్నది నేను ఒక అమెండుమెంటు ఇచ్చాను, అది సర్క్యులేటు కాలేదు

In Clause 6 it is stated as follows

The State Government, may by notification in the Andhra Pradesh Gazette, add any organisation to, or omit any organisation from the schedule, and on the puolication of such notification, such organisation shall be deemed to be included in, or as the case may be, omitted from the schedule కొన్ని organisations gifts పంపుతున్నారు ప్రభుత్వానికి తృప్తి లేకపోతే వాని నైనా రద్దు చేయవచ్చునని కావలసిన powers ఇందులో పెట్టుకుంటున్నారు పెట్టుకుంటే ఫరవాలేదు కాని for reasons to be recorded అని కూడా అంటే బాగుంటుంది ఏదైనా ఇష్టంలేకపోతే రద్దు చేసేస్థితిఉన్నా ఫలానా కారణంవల్ల రద్దు చేస్తున్నామని చెప్పే పద్ధతి బాగుంటుంది ఆ సవరణ తేవాలని కోరుతున్నాను, The State Government for reasons to be recorded అంటే చక్కగా ఉంటుంది, ప్రభుత్వం ఎదో motives తో చేస్తున్నారని చెప్పుకోడానికి వీలుండదు,

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — For reasons to be recorded దేనికి అంటారు?

(శ్రీ పి రాజగోపాలనాయుడు — క్లాజు 6 కు The State Government may by notification అన్న చోట for reasons to be recorded అని పెడితే బాగుంటుంది క్లాజు 5 (3) ఉంది No court shall take cognizance of any offence punishable under this Act, save on a complaint made by, or under the authority of the State Government or by an officer specially empowered in this behalf by the State Government గవర్నమెంటు ఏదైనా కేసుపెడితే తప్ప లేకపోతే కోర్టులు కేసులు తీసుకోకూడదని ఉన్నది అలా కాకుండా ప్రవేటు కంప్లెయింట్సు కూడా కోర్టులు తీసుకునేటట్లు ఉంటేనే మంచిది మీ అనుభవంలో ప్రభుత్వ నోటీసుకు అన్నీ రాకపోవచ్చును Influential people అట్లాచేస్తే సాధ్యమైనంతవరకు కోర్టులకు పంపకపోవచ్చును ప్రజలలో ఎవరైనా కనుక్కుని ప్రవేటు కంప్లెయింటు కోర్టుకు పంపితే దానిని కూడా కోర్టు విచారించేటట్లు పెడితేనే ఎక్కువ బాగాఉంటుంది ప్రభుత్వనోటీసుకు రానివి కూడా కోర్టుకు వెళ్ళి punishment పడడానికి తప్పనిసరిగా వీలుంటుంది భయం

కలిగి అటువంటివి ఎవరూ చేయడానికి వీలులేకుండా ఉంటుంది అటువంటి ప్రొవిజన్ క్లాజు 3 లో పెడితే బాగుంటుందని కోరుతున్నాను

(శ్రీ ఎ వెంకటేశ్వరరావు — అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన అమెండు మెంట్ను నేను పంపాను, ఇంతవరకు సర్క్యులేట్ కాలేదు Rice అనేపదం delete చేయాలని ఇచ్చాను దానిని అంగీకరించాలి అనికోరుతున్నాను, క్లాజు 3 లో "No court shall take cognizance of any offence punishable under thisAct save on a complaint made by or under the authority of the State Governmet or by an officer specially empowered in this behalf by the State Government" అని ఉంది Relief organizations వారి authorised agents gift foods అమ్ముకోవచ్చునని అన్నట్లు ఉంది ఏ goods ఇవ్వడం జరుగుతున్నదో వాటిని gift గా ఇస్తున్నారుకాని అమ్ముకోడానికి కాదు దానిని suitable గా amend చేయాలని మనవిచేస్తున్నాను Offences cognizable చేసారు రెండవవైపు కోర్టులో ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగి ప్రత్యేకంగా complaint file చేస్తేతప్ప సాధ్యంకాదని అంటున్నారు హోటల్సులో ఎంతగానో పిల్లలకు ఉద్దేశించిన పాలపొడి దొరుకుతోంది ఏ ఉద్దేశంతో వాటిని ఇస్తున్నారో అది పూర్తికావడంలేదనేది నిర్వివాదాంశము ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకుంటారు ఎంతగా బ్లాక్ మార్కెటు జరుగుతున్నదో పత్రికలలో కూడా చూస్తున్నాము రాష్ట్రప్రభుత్వ ఉద్యోగి అభిప్రాయపడితేనే complaint పెట్టడం అంటే పరస్పర విరుద్ధంగా ఉంటుంది Cognizable అన్నపుడు private persons complaints కు కూడా వీలుండాలి No person shall sell, purshase or transport అంటే సరిపోతుంది, ఆ రకంగా అమెండు చేస్తారని కోరుతున్నాను ఆ అమెండ్ మెంట్ను సర్క్యులేట్ చేస్తే బాగుంటుంది

Sri V Ramaswamy Reddy (Punganur) — I am a contract person and a contract person means a person in possession of the gift goods For the last 3 to 8 years I have got cheese, butter and milk powder and oil I have had nearly 8½ lakhs worth of goods I was responsible for the first time to take this bill which has been passed by the Madras Assembly through our former Chief Minister Mr Sanjeeva Reddy Most of these things are either sold or misused So I took this first up to Mr Sanjeeva Reddy and that is why I took it to Mr Sanjeeva Reddy That is the very reason way this bill is coming before us because most of these things that are expected to be supplied to the school children are being misused or sold out and mostly because the influential people are in this line It is not fair that so and so should be prosecuted without having any specific information about him These powers have got to be given to a constable and cognisance should be given for other complaints As Mr Viswanadham told us these things do not come in a bulk, whereas flour comes in small bags of 30 seers each Milk powder comes in small packets Cheese and ghee comes in small tins and everyone of them are Ameican goods not to be sold or exchanged So special containers need not be raised up and the rice also is a special rice which can be easily differentiated from the rice we have got in this country Of this bill is not passed it is easy for the rich people to make a little more money and sell out all these goods supplied by the

Americans to the little children I request that this bill may be passed at an early date

(శ్రీ తెన్నేటి విశ్వనాధం — ఈయన goods handle చేసినట్లు కనబడుతుంది Bulk అంటున్నారు నేనూ కొన్నిచూచాను, చాలా పెద్ద bulk Bulk containers చాలా పెద్ద containers చూచాను నేను పెద్ద డబ్బాలు చూచాను కాబట్టి small containers కు refilling apparatus పెట్టుకోవాలని అన్నాను విటమిన్ టాబ్లెట్స్ బజారులో అమ్మారు ఎట్లాపోల్చుకుంటారు? వారు పోల్చుకోవచ్చును Cognizable offence అని పెడుతున్నప్పుడు ప్రతివారు పోల్చుకోలేరు అందువల్లనే refilling apparatus పెట్టుకుంటే చిన్న containers ప్రతివారు పోల్చుకుంటారు యుద్ధం time లో పెట్టుకునే వారము Bulk లో చాలా పెద్ద quantities wheat, Rice వస్తే పారీ కంపెనీ small packets లో refilling చేయాలని పెట్టుకున్నాము Safeguard కోసం చెప్పాను, ఉన్నది ఉన్నట్లుగానే అయితే small containers లో వస్తే మంచిదే నా suggestion అదే Gift ఇచ్చే organization ముద్రఉంటుంది సులభంగా దొరికిపోతుంది పెద్ద containers లో వస్తున్నాయి కాబట్టి చిన్నవిగా చేసుకుని అమ్ముకోడానికి వీలుంటుంది అమ్ముకున్న తరువాత అది మామూలుదో, ఏమిటో కొనుక్కునే వాడికి తెలియకుండా ఉంటుంది Small containers చాలా necessary Possession offence అంటున్నారు, Possession ఉంచేనేదోషి, until he proves otherwise దానికి safeguard గా చెప్పాను మంచి ఏదచేస్తున్నా obvious harashment కు chance ఉంటే తప్పించడం ధర్మమని చెప్పాను కొంచెం ఆలోచించాలని కోరుతున్నాను

(శ్రీ టి నాగిరెడ్డి —అధ్యక్షా, వేద దేశం కాబట్టి gift goods షావుకార్లు దేశంనుంచి దిక్కు లేకుండా వచ్చి పడుతున్నాయి ఎక్కడకు పోతున్నాయి, ఎవరుతింటున్నారు, తిన్న వాళ్ళు ఏమి అవుతున్నారు అనేది దేశంలో చర్చ నీయాంశముగా తయారైనది అక్కడి పిల్లలకు జబ్బుచేసినది, మరెక్కడో ఏదో అయినదని వింటూంటాము మద్దికెరలో తిండిపెడితే జబ్బు చేస్తే కారణం వలవాళ్లే కాని డబ్బాలలో వచ్చిన వస్తువులకు ఏమి బాధ్యత లేదని విన్నాము దాని మీద ఏమి విచారం జరిగిందో ఏమో తెలియకపోయినా మొత్తం మీద ప్రజలలో మాత్రం ఇలాంటివి ఘనంగా జరుగుతున్నవని పత్రికలలో చూస్తూనే ఉన్నం కనీసం ఆరు నెలల కొకసారి మూడు నెలల కొకసారి కేరళలో జరిగిందనో, బెంగాల్ లో జరిగిందనో, ఆంధ్రలో జరిగిందనో వినబడుతూ ఉంటాయి Gift goods క్రింద చట్టమే తీసుకువచ్చి black market లోకి పోకుండా రూల్సు frame చేస్తున్నాం అన్నారు కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేది అసలు ఆ gift goods పిల్లలకుగాని విద్యార్థులకుగాని వినియోగించడానికి ముందు వాటిని medical test గాని chemical test గాని చేయించిగాని పిల్లలకు యివ్వకూడదని యిందులో ఒక ప్రధానమైన అంశముగా తీసుకు వచ్చి పెట్టడం చాలా అవసరమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఇది కష్టమైన పని ఏమీ కాదు.

Gift goods వచ్చేటప్పుడు బహుశా ఎవరు చేసినా అట్లా ఉంటుందెమో, కడలలో వస్తుంది జాగ్రత్తగా pack చేయాలని ఏముంది, జాగ్రత్తగా pack చేయక పోయినందువల్ల ప్రక్కనున్న విష పదార్థాలతో మిళితమై, ఈ కారణాల వల్ల gift goods గురించి ఆందోళనకరమైన పరిస్థితి ఎర్పడి ఉంది కాగని చెప్పలేము దీని use కి సంబంధించి కొన్ని rules ను frame చేయడం చాలా అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను చట్టం ఎట్లానూ చేస్తున్నారు కాబట్టి Gift Goods అన్నీ ఏ కారణం చేతనో యాలింగు వారి చేతిలో distribution ఉంటుంది అవి ఒక పద్ధతి ఏది distribute చేసినా ఈ రోజున తప్పనిసరిగా ఏ కారణం చేతనైనా అది అజమాయిషీ క్రింద అధ్వర్యం క్రింద distribution అవుతుంది కొన్ని పత్రికలలో చూశాము ఒక చోట goods అన్నీకూడ black market లోనే ఎట్లా పోయినాయో, ప్రధానమైన వ్యక్తి ఎవరంటే ప్రధానమైన ప్రభుత్వ పార్టీకి సంబంధించిన వ్యక్తిగా పత్రికలో చూశాము కేసువిచారణ జరుగుతున్నది బెంగాల్‌లో ఒకటి మధ్య ప్రదేశ్‌లో ఒంటి కాబట్టి దీని విషయంలో కూడా distribution కి సంబంధించిన అజమాయిషీ సక్రమంగా ఉండడానికిగాను అది స్టేటు గవర్నమెంటు లెవెలుగాని డిస్ట్రిక్టు గవర్నమెంటు లెవెలుగాని అన్ని వాటిలకు సంబంధించిన అజమాయిషీ క్రింద పనిచేస్తేనే ప్రభుత్వ పార్టీ కూడా మంచిది ఎందుకు వేలెత్తి ఈ కార్యక్రమం ఈ రూపంలో అమలు జరుపుతున్నారనే నిందారోపణ లేకుండా To be fair to them to be fair to the country, to be fair to all దాని మీద అసలు అజమాయిషీ అందరికి సంబంధించిన అజమాయిషీగా ఏర్పాటు చేయడం అవసరం దానిని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని అటువంటి రూల్సు కొన్ని frame చేసి అమలు జరపడానికి వీలయినటువంటి పద్ధతులను జాగ్రత్తగా పరిశీలించాలని నేను కోరుతున్నాను ఇక్కడ మనం కొన్ని gift goods అనేటటువంటివి వాడి చేతిలో they came in to possession lawfully అనేటటువంటిది ఉండాలి అసలు gift goods అనేటటువంటివి ఫలానా, వాడిచేతిలో వుంచే నేరస్థుడు అంతే కాకుండా gift goods అనేటటువంటిది ఎవరి చేతిలోనుండి అక్కడికి వచ్చినటువంటిది తెలుస్తుంది కాబట్టి ఎవరి చేతిలో ఉన్నటువంటి good మీరి పోయింది అనేటటువంటి దాని మీద మార్చడానికి కారణమైన వ్యక్తిగాని వ్యక్తులుగాని దానికి సంబంధించిన సంస్థ, వారు కూడా నేరస్థుడుగా పరిగణించబడాలని నా Opinion Supporting అది Redcross Society కి యిచ్చి ఉండవచ్చు Distribution కి అవసరమైన gift goods ఏ black marketeer చేతిలోకి పోయినట్లయితే Not only the black marketeer but the man who has been responsible and in whose possession the good ought to ben అతను కూడా నేరస్థుడే for not having kept it properly safely and within limits అవి black market కి పోకుండా ఉండడానికి వీలుగా care తీసుకోలేదు కాబట్టి ఆ విధముగా care తీసుకోక పోయిన కారణంచేత అతను కూడా నేరస్థుడే అనేటటువంటి విషయం కూడా specify చేయవలసిన అవసరముంది. Blackmarketeer చేతిల్లో ఎట్లా పోతుంది మనం యివ్వకపోతే,

అవన్నీ gift goods కిందా Therefore Conscientious గా work చేయకుండా యిచ్చేస్తే యిచ్చినవాడు నేరస్థుడే, తీసుకున్న వాడి నేరం ఎక్కువ కాదు అందులో gift goods కి సంబంధించినంత వరకు gift goods social service చేయడానికి పూనుకొన్ని వ్యక్తులచేతిలో ఉంటాయి Social Service చేయడానికి పూనుకొన్న వ్యక్తుల చేతులలో నుంచి black marketeers చేతులలోకి పోతే The great culprit of these things are those who call themselves social service members and not the black-marketeer in my opinion Black-marketeer is a lesser culprit than the person who has been responsible and who has seen that it has wended its way to the black-market ఆ విషయాన్ని ఈ చట్టంలో specify చేయాలి ఆ విధంగా చెస్తేనే మనం goods ను black market లోకి పోకుండా అడ్డుకోవచ్చునని అభిప్రాయ పడుతున్నాను ఆ విధముగా చేస్తే ప్రభుత్వం వారికి కొంప ఉండదు సాధారణంగా gift goods కి ఒక మార్గం ఉంది ఆరోడ్డు కొంచెం జాగ్రత్తపడితే వారికి మంచిది, అందరం మందని చెబుతూ ఆ విధముగా ఒక క్లాజు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —అధ్యక్షా ఇచ్ఛాళ ఉన్న ప్రమాదం, బజారులో దొరకడం కాదు Gift ఎవరికైతే యిస్తున్నామో వారు దానిని ఉపయోగించడానికి బదులుగా మరొకరి చేతిలోకి పోతున్నది నాకు తెలుసును, గుంటూరు జిల్లాలో ఒక స్కూల్ మొట్టమొదట దీనిని అమ్మితే డబ్బువస్తుందని ఒకతనికి అర్థమైంది అతను పలుకుబడిగలిగిన పెద్దమనిషిని కారులో సరాసరి ఎసుసుని ఈ ఊరువచ్చి Health Department చేత రికమెండు చేయించారు barrels పాలడబ్బాలు తీసుకొని వచ్చారు గుంటూరు బజార్లో కాఫీ హోటల్సుకి పరసన అమ్మేశాడు వచ్చిన డబ్బుతో ఆనందిం అనుభవించాడు దానికి బాధ పడితే లాభంలేదు ఇది ఎందువల్ల జరిగింది ఎవరు తీసుకు వచ్చారు, ఎవరు యిచ్చారు దీనితో unsocial elements అంతా దినిని సంపాదించ వచ్చును అనే అభిప్రాయం వచ్చింది అమెరికా నుంచి వస్తున్నది CARE సంస్థ దగ్గర నుంచి స్కూల్సులో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడానికి యిస్తున్నారు ఇచ్చిండల్లా పుచ్చుకోవడం సంతోషమే, ఇచ్చినది ఎవి చెస్తున్నారు ఎలిమెంటరీ స్కూల్సు పైస్కూల్సుకి వాడవలసి ఉంది కాని, వారికి వెళ్ళుతున్నదా ? పంచాయతి సమితికి వెళ్లితే పిల్లలకు వెళ్లదు, జిల్లా పరిషత్తుకు వెళ్లితే పిల్లలకు వెళ్లదు వెన్నెల గంటి రాఘవయ్యగారు వ్రాసిన ఒక ఉత్తరం చదివి వినిపిస్తాము ఆయన ఒక social worker మీకు తెలుసును Nearly 3 lakhs rupees worth of milk powder granted by the UNICEF for distribution among the Yenadis and Yerukulas has been entrusted to the Zilla Parishad by the Government and has been mismanaged అని వెన్నెలగంటి రాఘవయ్య గారు వ్రాశారు ఏదో దారిని పోయినవారు చెప్పినదని అనడానికి వీలులేదు ఆయన జవాబుదారీ కలవాడు అది ఒక ఉదాహరణ జిల్లా పరిషత్తు చేసినది ప్రతిచోట సమితి యిస్తున్నది అనుకుంటున్నాం ఇవ్వటం లేదు పైగా అమ్మకం పైపు నేరం వస్తే అసలు తెచ్చినవాడిమీద నేరం వుండాలి అందుకని కేరళలో

జరిగినది పత్రికలో చదివాము Container లో D D T కొట్టడంలో పొరపాటున లోపలికి పోయింది, poison అయి చచ్చిపోయారు, ఎవరిది జవాబుదారీ, అంతే, చేవుడిది జవాబుదారీ! అమెరికావారిది జవాబుదారీ కాదు, వంట చేసిన వారిది జవాబుదారీ కాదు! అదీ పరిస్థితి మద్దికెరలో జరిగినదానికి మనం ఎవరి మీద నేరం వేస్తున్నాం? ఎవరిచేతిలోనైనా వుంటే నేరం అంటున్నారుగాని వారి చేతిలోకి ఏట్లా పోయింది? దానిగురించి amendment కూడా పంపించారు Authority ఉండికూడా pilfer చేసినవారెవరున్నారో వారిని మొట్టమొదట పట్టుకుంటేగాని అసలు సమస్య తేలదు ఇది business అయిపోయింది, ఇవాళ్టి రోజున, ఇదివరకు ఎక్కడపడితే అక్కడ దొరికేది కాదు సరాసరి వారు ఇచ్చే వారు అయితే ఇప్పుడు containers అంటున్నారు విశ్వనాథంగారు చెప్పినప్పుడు containers అంటే బాగానే అనిపించింది కాని conta ners తో వచ్చిన చిక్కు ఏమిటంటే నా చేతిలో container ఉంటే పట్టుకున్నారు బాగానే వుంది కాని ఈ container ఎక్కడనుంచి నా దగ్గరకు వచ్చింది రెడ్‌క్రాస్ సంస్థనుంచో, జిల్లా పరిషత్తునుంచో, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు ఆఫీసరో అమ్మితే వచ్చినది ఏమి చేయాలి Containers ఎవరికి ఇచ్చారో వారి ముద్ర దాని మీద ముద్ర వేయించుకోమని చెప్పాలి ఫలానావారికి వుంది అని తెలుస్తుంది కనుక నేరము ఎక్కడ వస్తుంది అమ్మినవారు నేరస్థులు కాఎడములేదు దొరికిన వాడు నేరస్థుడు అనే పద్ధతి వచ్చేటప్పటికి మొత్తము కరప్షన్ పెంచేదానికి ఉపయోగపడుతుంది అమెరికావారు ధర్మానికి ఇస్తూంటే అధర్మ మవుతోంది ఇక్కడ దేశము నాశనమవుతోంది దీనిని నిషేధించడము మంచిదా కాదా అంటే నిషేధించడము మంచిదే కాని దొంగ ఎవరు? అసలు వస్తువులను నిషేధిస్తున్నారా? వస్తువులను అమ్మినవారిని నిషేధిస్తున్నారా? కొనుక్కున్నవారిని నిషేధిస్తున్నారా? Possesion ను నిషేధిస్తున్నారా? Direct గా ఇచ్చారు "మా పిల్లలకు జబ్బుగా వుంది అంటే రెడ్‌క్రాస్ సంస్థవారు ఒక డబ్బా నాకు ఇచ్చారు ఆ డబ్బాను వాడుకొంటున్నాము నేను పొరపాటున మా యింటి ప్రక్కవారిని "మీరు వాడండి" అని యిచ్చాను, వారు అథారిటేటివ్‌గా లేరు నేను అథారిటేటివ్‌గా ఇచ్చినట్లు నా దగ్గర లేదు మేమిద్దరము ఏమి అవుతాము, కావాలంటే నేను యిచ్చాను అని ఆయన చెప్పవచ్చు కొనుక్కునివచ్చినవారిని పట్టుకుంటారు ఎక్కడ వుంది proof వాడుకోడానికి భయాన్ని create చేసేది అవుతున్నది కాని మరొకటి కాదు అయితే దొంగతనము జరగటములేదా? దొంగతనము జరుగుతున్నది దానిని అరికట్టడము అనేది ఎట్లా? అది ఆలోచించాలి దొంగతనము జరుగుతున్నది ఎక్కడంటే గవర్నమెంటు ఏ ఏజన్సీస్‌కు ఇస్తున్నారో వారే ఇది అమ్ముతున్నారు అనేది మరచిపోవద్దు వారిని అరిట్టడములేదు వారిని accounts చూపించమనండి. వారిచ్చిన gift's న్యాయముగా ఉపయోగపడ్డడములేదు ఇలాంటి gift వదలిపెట్టనన్నా వదలిపెట్టాలి అది న్యాయముకాదు వారు gift ఇచ్చినప్పుడు దానిని appropriate గా అమలు జరపాలనే విశ్వాసము వుండడము correct కాని దానికి కావలసిన బిల్లు

ఇది కాదని మనవి చేస్తున్నాను ఈ బిల్లులో వున్నది ఏమంటే దొరికిన వాడినల్లా దొంగ అని పట్టుకొన్నారు "ఏమిటి నన్ను పట్టుకొన్నావు" అంటే "నువ్వు ఎక్కడనుంచి తిసుకొనివచ్చావో చెప్పు" అంటున్నారు ఎక్కడ అని చెబుతాడు బజారులో ఏ దుకాణములోనో కొంటాడు ఆ దుకాణము సాయంత్రానికి వుండదు సాయంత్రమయ్యే సరికి పాలడబ్బాలు అమ్మే దుకాణాలు పుడతాయి Evening Bazar అని మద్రాసులో పూర్వపురోజులలో వుండేది మూర్ మార్కెటు అని మద్రాసులో వుంది హైదరాబాదులో అన్ని మార్కెట్లే దానికి immunity లేదు ఎవరో తెలియదు ఒజారుకు ఎప్పుడు కొనుక్కొనివస్తారో తెలియదు పోలీసులువచ్చి పట్టుకుంటారు ఎవరిదగ్గర కొన్నారో చూపించమంటే అమ్మినవాడు అక్కడవుండరు చాల భయాన్ని create చెసే వ్యవహారము అవుతున్నదేమో అనిపిస్తోంది దీనిని అరికట్టడము అవసరమే దీనిని ఎట్లా అరికట్టడానికి వీలుఅవుతుందో ప్రభుత్వాన్ని ఆలోచించ మనండి Misuse చేస్తున్నట్లు public కి తెలుసు Public అంటే social service చేస్తూ బాధపడుతూ "అయ్యో వృధా అయిపోయిందే" అని అనుకొన్నవారు వున్నారు వారితో ఆలోచించడం మంచిది Penal sation అని చెప్పారు ఎవరు కేసు పెట్టాలి గవర్నమెంటు case పెట్టాలి ఎవరిమీద ? అక్కడవున్న సబ్ ఇనస్పెక్టర్, D E O వారంతా కాజేసిన పాలకు, అక్కడ పంచాయతీసమితీ అమ్మిన వాటికి case ఎవరు పెడతారు పోలీసు పెట్టాలి పోలీసు కూడ దానిలో భాగం తీసుకొంటారు Ordinary cognizance వున్న పరిస్థితివస్తేనయం అసలు cognizance దేనికివస్తుంది? వస్తువుకా? దొంగకా ? అది తేలలేదు Possession of the orticle దానిలోని part లేక ఇచ్చిన వాడిదా ? ఇచ్చినవాడిది అంటే ఒక సారి spread అయిపోయిన తరువాత వాడికి జవాబుదారీలేదు అందువల్ల ఇది చాల ప్రమాదమైన స్థితిలోవుంది అని అర్థము చేసుకొంటున్నాను ఈ బిల్లు వద్దు అని అనడములేదు Form of the bill, procedure సరిగాలేదు కనుక పునరాలోచించాలని కోరుతున్నాను

శ్రీ పి సుబ్బయ్య —అధ్యక్షా, దానిలో ప్రత్యక్ష అనుభవము వుంది మార్కాపురం తాలూకాలోని మార్కాపురం టౌన్‌లో ఒక సెట్టి దగ్గర నుంచి ఒక హోటలు మేనేజరు పాలడబ్బా కొన్నారు కొంటుండగానే దానిని పట్టుకొని మేము పోలీసు స్టేషన్‌కు తీసుకొనిపోయాము Sec 411 IPC క్రింద receiving stolen property అని case పెట్టారు దానికి కావలసిన evidence చిక్కక case కొట్టివేయబడినది అదే విధముగా ఎర్రగొండపాలెం నుంచి మార్కాపురం వస్తున్న బస్సులో ఒక ట్రంకులో పెట్టుకొని పాల డబ్బాలు తెస్తున్నారు అది పట్టుకొన్నాము పోలీసులకు అప్ప చెప్పాము దానిని ఏ section క్రింద వేయాలి Sec 411 IPC క్రింద వేయాలా? Sec 379 IPC క్రింద వేయాలా అనే మీమాంస ఏర్పడింది దానిలో Sec. 411 IPC అని వేశారు, దానికి కావలసిన

evidence లేక కొట్టి వేశారు అందువల్ల ఇలాంటి చట్టము రావడము మంచిది కాని ఈ చట్టమును draft చేయడములో చాల పొరపాట్లు చేశారు దీనిని Cognizable offence చేశారు ఎప్పుడైతే Congnizable offence చేశారో దానిని మరల సబ్-క్లాజు (3) కు దించి వేసినరి అది ఎందుకో అర్థము కావడములేదు " 5 (3) No court shall take Cognizance of any offence punishable under this Act, save on a complaint made by, or under the authority of, the State Govt or by an officer specifically empowered in this behalf by the State Government అసలు అవసరము అది ఎప్పుడైతే Congnizable offence చేశారో ఎవరైన పట్టుకోవచ్చు, పోలీసులు పట్టుకోవచ్చు ఇతరులు పట్టుకోవచ్చు ఇతరులు పట్టుకొన్నప్పుడు పోలీవు వారికి hand over చేస్తారుకదా ఇది మాత్రము అక్కడ వుండవలసిన అవసరములేదు అలా వున్నట్లయితే cognizable offence చేసినా దాని అర్థమే పోతుంది దీనిని తీసి వేయవలసిన అవసరము ఎంతైనావుంది లేకపోతే ఏ ఉద్దేశ్యముతో తీసుకొని వస్తున్నామో ఆ ఉద్దేశ్యము దానితో కుదించబడుతున్నది ఇక relief orgnisations నుంచి వస్తుంది అని అన్నారు వచ్చిన దానిని sell, purchase ఇది అంతా ఎందుకు Relief organisations నుంచి ఉదారముగా giftగా వచ్చింది ఎవరికి sell చేయాలి, ఎవరు purchase చేయాలి, ఇది ఉచితముగా distrib te చేసె పరిస్థితి sell purchase అనే పదాలకు విలువలేదు అన్నమాట అందువల్ల 3 (1) redraft చేయాలి 3 (1) No person shall sell, purchase అనేది redraft చేయాలి తరువాత transport of it rests with the relief organisation as prescribed అని వున్నా దానిలో అర్థమువుంది కాని sell, purchase అనేసరికి relief organisation కే మొగ్గుచెడతాయి వావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పారు It is not the sinner that is to be punished, it is the sin that is more dangerous than the sinner అప్పుడు organisation లో వారు అమ్ముకొంటూ వుంటే అక్కడ ఏదో ఒక ఉబ్బా చిక్కినది అని ఆ ఉబ్బా చిక్కినచోట ఆయనను పట్టుకొని బాధించడములో న్యాయములేదు It is the sin that is more dangerous than the sinner ఆలాంటిది లేకుండా చేయాలంటే దానిని కూడ తప్పక amend చేయవలసిన అవసరమువుంది ఇక దీని title చూడండి Cart before horse and not horse before cart This Act may be called Andhra Pradesh Gift Goods (Prevention of unlawful possession) Act 1963 అలాకాదు సూటిగా వుండాలి It may be This act may be called the Andhra Pradesh prevention of unlawful possession of Gift Goods అంటే సూటిగా వుంటుంది

R ce identifiable వస్తువా, కాదా అనేది మనందరకు తెలిసినదే అది ఏ ఇతర rice తో పోల్చినా తెలుస్తుంది అమెరికా rice ని private agents తీసుకొని వస్తున్నారు అని తెలుస్తున్నది అలాంటప్పుడు దానిని తప్పకుండా తీసివేయ వలసిన అవసరము వుంది ఇతర identifiable వస్తు ప్రజను దానినుంచి తీసివేయ డము ఎల్ల కోర్టుకు పోయినపుడు దానికి న్యాయము జరుగుతుంది Possession is made an offence భాగానే వుంది ఎవరిదగ్గర ఉన్నప్పటికి వారు నేరస్థులు అవుతారు అని జాగ్రత్తగా వుంటారుకాని గ్రామస్థులు వెళ్ళి కొన్నప్పుడు అతను కూడ దానిక్రిందకు వస్తే బాధగా వుంటుంది అదే గోపాలకృష్ణయ్యగారు చెప్పారు Bonafide purchaser అని దానిలో తగిన విధముగా లేకపోతే అందరు చదువుకొన్నవారు కాదుకదా! వారిని punish చేస్తే 2 సంవత్సరాలలో రు 1000/-లో జరిమానా వేస్తే చాల అన్యాయముగా వుంటుంది దానికి తగిన ప్రొవిజనే తీసుకొనిరావలసి వుంది Gifts goods వస్తున్నవి Blackmarket పెరుగుతున్నది దానికొరకు ఈ చట్టము వచ్చింది దానికితోడు వచ్చిన gift goods సక్రమముగా వున్నదా లేదా అనేది పరిశీలించడం అవసరము ఎవరు తిన్నప్పటికి poisonous effect రాదని చెప్పడం చాల అవసరం ఊరికే వచ్చినది కదా అని మనవాళ్ళకు ఇద్దామని యిస్తే, అది తిని చనిపోతే దానివల్ల ఏమీ లాభములేదు ఊరికే వచ్చినప్పటికి ఆరోగ్యకరముగా వుందా, లేదా అనేది చూడవలసిన అవసరము వుంది ఆ విధముగా చేయడానికి ఒక క్లాజును దీనిలో incorporate చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను

డాక్టర్ టి వి ఎస్ చలపతిరావు — అధ్యక్షా, నేను మొట్టమొదటిసారిగా యీ బిల్లును చూచినప్పుడు దీనికి యింత ప్రాధాన్యత లేదని దురదృష్ట వశాత్తు నేను అభిప్రాయపడ్డాను కాని చర్చ విన్నతర్వాత యిది అతి ముఖ్యమైనటువంటి బిల్లుగా గుర్తించి మాట్లాడటానికి మీ అనుమతి కోరినాను, మొదటలో నాకు ఉన్నటువంటి సందేహం ఏమిటంటే యీ గిఫ్ట్స్ మనకు యితరదేశాల నుంచి వస్తున్నాయి వాటిని మనం దుర్వినియోగం చేస్తున్నామని యీబిల్లు ద్వారా అనిపిస్తుంది అందువల్ల ఒక విధంగా మన జాతికి న్యూనత కలుగుతుందని చెప్పి యిప్పుడు ఉన్నటువంటి యిండియన్ పీనల్‌కోడ్ వల్ల యిది కవర్ కాజాలదని యిప్పుడు ఒక మిత్రుని అడిగితే ఇండియన్ పీనల్‌కోడ్ వల్ల కవర్ కానిది ఏమీ లేదని చెప్పారు అందువల్ల నేను అభిప్రాయపడుతున్నది ఎమిటంటే ఒక ప్రివింటివ్ యాక్టుగా కాకుండా ఆది ప్రొవర్ ఇంటిలైజేషన్ జరిగినప్పుడు గిఫ్ట్స్ ఇంటిలైజేషన్ బిల్లు అని పెడితే బాగుంటుందని సూచన చేయడానికి సాహసిస్తున్నాను ఇదీ సరిగా వినియోగం కావడం లేదు, అనేటటువంటి దానిలో ఎవరికి కూడ అనుమానం లేదు అందువల్లనే యీ బిల్లును తీసుకురావడం జరిగింది ఐతే ఇది ప్రివెంట్ చేస్తున్నదా అనే నా అనుమానం డిఫిట్ చేస్తుంది ఏమో ప్రివెంట్ చేయలేదేమో అభిప్రాయపడుతున్నాను ఎందువల్లనంటే విశ్వనాధం గారు, పెద్దలు చెప్పారు కంటైనర్స్ పెద్దవి వస్తున్నాయి, చిన్న కంటైనర్స్ పెడితే యిది అమలుజరుగుతుందని నా అభిప్రాయం. చిన్న కంటైనర్స్ అయినా యిది

Sri P Subbaiah.—We thought that wisdom could have been dawned on the Government by the several concrete examples cited by the opposition members, but it is otherwise The Government have now brought forward an amendment to section 0, and by this a licence if granted has to be revoked and a licence if granted will be suspended So, the Government wants to take this power Against this power, an appeal lies It is at this stage we are attacking We have disclosed concrete examples how this power is misused by the Government and how the authority has twisted the power to its own advantage Against this we are now fighting So, when concrete examples have been disclosed or have been manifestly shown, the Government is not considering them deeply Another point the hon Minister has put forth is that this revoking power is in the old Act that is going to be amended That is true We are not arguing against it The act that is going to be amended says that the Government has the appeal Against that only we are arguing So the act that is going to be amended has the appellate powers, has the revisional powers Besides that, the Government wants to take the revoking power as well as power of suspension We are arguing on this line, that whenever a licence is going to be granted or whenever a misrepresentation has been made or whenever a fraud has been committed, these are things which the executive cannot decide by itself without resorting to or without having recourse to judiciary or consulting the legal authority In such a case, it will be making inroads into the judiciary and it is tantamount to that Therefore we say that instead of making such inroads into the judicial functions, it would be better if this appellate power is vested with the District Judge so that justice will be done That is our point, and that point the Government has to consider

Sri Mir Ahmed Ali Khan —As I said just now, the right of appeal to Government is recognized by the Act of 1955, and if the licencing authority revokes or suspends, even in that case I do not see any harm if the party aggrieved goes to the Government in appeal It is already there and it is recognized by the Act of 1955 So, if the licencing authority revokes or suspends the licence, the aggrieved party may go to the court It is logical The Government has already that power, and now the licencing authority is being given power, to revoke or suspend in cases of irregularities or fraud and the Government is being given the power to stay the order

Temporary Chairman —The question is

"That the Andhra Pradesh Cinemas (Regulation) Amendment Bill, 1963, be read a second time"

The motion was adopted

CLAUSE 2

Sri A P Vajravelu Chetty —Sir, I beg to move

"Delete sub-clause (2) of clause 2"

"In section 7 of the principal Act for the word 'Government' substitute the words 'District Judge of the District where the cinema is situated

Sri A Venkateswar Rao —Sir I beg to move

In sub clause (2) of clause 2 for the word 'Covernment" substitute the word 'District Judge"

Temporary Chairman —Amendments moved

శ్రీ ఎ పి వజ్రవేలుచెట్టి (కుప్పమ్) - అధ్యక్షా, క్లాజ్ ను డిలీట్ చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను గవర్నమెంట్ స్టే ఇచ్చే అధికారం స్వీ రిస్తున్నారు అది మంచిది కాదు స్టే ఇస్తేకూడ అది ఆచరణలో ప్రయోజనం లేదని నేను అభిప్రాయ పడుతున్నాను ఎందుకంటే ఒరిజినల్ సెక్షన్ 7 కింద అపీలుచేసుకోవచ్చు కొత్తగా ఎవరైనా ఎగ్జిబిటర్ లైసెన్సు కావాలని పెర్మిషన్ కావాలని ఎప్లయి చేసుకోవచ్చు ఆ అప్లికేషన్ ను స్వీకరించినప్పుడు అపీలుకు వెళ్ళవచ్చు అపీలుకు వెళ్ళినప్పుడు మధ్యలో స్టే ఆర్డర్ ఇచ్చేదానికి ప్రభుత్వం అధికారం తీసుకొంటున్నారు క్రొత్తగా స్టే ఆర్డర్ ఇస్తేదానియొక్క ప్రయోజనం ఏమి ఉండదు వారు ఎప్లయిచేశారు,రిజక్టు అయినది అపీలులో వున్నది, స్టే ఇస్తున్నారు స్టే ఇచ్చినంత మాత్రంచేత అతనికి ఆ అప్లికేషన్ మంజూరు అయినట్లుగా వీలవుతుందా? అపీలు ఏమి అవుతుందో ఎదురుచూస్తూ కూర్చోవలసినదె తప్ప స్టే ఆర్డర్ వచ్చినది అన్న మాత్రం చేత తాను సినిమాను పెట్టేదానికి గాని, దానికి కావలసిన చర్యలు తీసుకొనేదానికిగాని వీలులేదు కాబట్టి స్టే వచ్చినప్పటికిని కూడ ఆచరణలో అది ఎగ్జిబిటర్ కు అనుకూలం లేదు అపీలు తేలేవరకు అలను వేచి ఉండవలసినదే కాని అతను మరో విధంగా చేసినట్లయితే రూల్సుకు విరుద్ధం అవుతుంది ఈ క్లాజువల్ల ప్రయోజనం లేకపోవడమే కాకుండా లీగల్ గా చిక్కులు రావచ్చు స్టే వచ్చింది అన్నమాత్రంచేత అతను లైసెన్సు వచ్చినవానే ఆలోచనతో ప్రొసీడ్ అయినా కావచ్చు లేకపోతే లీగల్ గా హైకోర్టుకు వెడితే కాంప్లికేషన్సు రావడానికి అవకాశం ఉంటుంది అందువల్ల ఇది కాంప్లికేషన్సుకు దారితీస్తుంది కనుక దీనిని డిలీట్ చేయాలని కోరుతున్నాను

Temporary Chairman —The question is

"In sub-clause (2) of clause 2, for the word 'Government' substitute the word 'District Judge'"

The amendment was negatived

Sri A Venkateswara Rao demanded a poll and the House divided

Ayes 36, Noes 60

The amendment was negatived

Temporary Chairman — The question is

Delete Sub clause (2) of Clause 2

The amendment was negatived

Temporary Chairman —The question is

'In section 7 of the principal Act for the word 'Government' substitute the words 'District Judge of the District where the Cinema is situated'."

The amendment was negatived

Temporary Chairman —The question is

"That Clause 2 do stand part of the Bill"

The motion was adopted

Clause 2 was added to the Bill

CLAUSE 3.

Temporary Chairman —There are six amendments given notice of by members They may be moved now

Sri A Venkateswara Rao —Sir, I beg to move

"In sub-clause (2) (a) of clause 3, delete the word 'misrepresentation'"

"Add the following at the end of sub clause (3) of clause 3 —

'within a period not exceeding fifteen days'"

"In sub-clause (4) of clause 3 for the word 'Government' substitute the words 'District Judge'"

"In sub clause (5) of clause 3 for the word 'Government' substitute the words 'District Judge'"

Temporary Chairman —Amendments moved

سری اے۔ وینکٹیسور راو — میں سمجھتا ہوں کہ کم از کم یہ امنڈمنٹ مان لیا جائیے ۔ مس رپریزنٹیشن کی وجہ سے لائیسنس مسوخ کرنا یہ بے ایمانی کی وجہ سے ہوسکتا ہے۔ ایک مرتبہ لائیسنس مسوخ کردیں تو کمیونیکٹ کرنیکا آرڈر ۱۵ دن میں دیا جائیے ۔ اگر ایسا ہو تو سہولت اور سہل ہوجائیگی ۔

and the party will have no right to go for appeal or such thing So, I hope, those two amendments will be accepted by the hon Minister and the word 'misrepresentation' would be removed and at the same time the orders passed by the licensing authority would be communicated within 15 days to the person against whom or in favour of whom the order is passed

Sri P Subbaiah —Sir, I beg to move

"In sub-clause (4) of clause 3 for the words 'appeal to the Government, and the Government may make such order as they may think fit, substitute the words 'appeal to the District Judge whose decision shall be final'"

Temporary Chairman —Amendment moved

Sri P Subbaiah —Sir, my amendment is quite simple and more effective and justifiable Therefore if the Government wants to do justice, of course they have to accept this amendment My amendment reads as follows

'appeal to the District Judge whose decision shall be final'

Now, Sir, there are three organs in a democracy These are the functions of the judiciary, here the judiciary has to function instead of the executive If the executive functions in the place of the judiciary, then democracy will be toppled and more powers will be assumed by

the executive Therefore, in all fairness, I hope the Government will accept this amendment and do justice

Sri A P Vijayalakshmi Chetty —Sir, I beg to move

"Add the following at the end of sub-clause (4) of clause 3 —

'Within two months failing which the order appealed against shall become null and void' "

Temporary Chairman —Amendment moved

శ్రీ ఎ పి విజయలక్ష్మి చెట్టి — అధ్యక్షా, నా అమెండ్‌మెంట్ ప్రకారం ఈ వాక్యాలు చేర్చాలని కోరుతున్నాను "Within two months failing which the order appealed against shall become null and void" Appeal చేసుకోవాలంటే ఒక కాలపరిమితి పెట్టినట్లయితే గవర్నమెంటు అధికారం తీసుకుంటున్నారు కాని గవర్నమెంటు ఆ అప్పీలుపైన తీర్మానం చేయడానికి కాలపరిమితి లేకుండాఉంటే కాలపరిమితి లేనందువల్ల సాధారణంగా ఎన్ని నెలలు, సంవత్సరాలు తీసుకుంటున్నారో తెలుసు, కనుక అంత ఆలస్యం జరుగుతున్నందున అప్పీలు చేసేవారికి కష్టం, నష్టం కలుగుతుందని దానిని దృష్టిలో పెట్టుకొని అప్పీలు ఆలోచించి తీర్మానం చేసేందుకు కాలపరిమితి ఉండటం అవసరమని అవి రెండు నెలలు ఉండాలని కోరుతున్నాను—ఎపరిస్థితుల్లోనైనా ఆ కాలపరిమితి ఉల్లంఘించడం జరిగితే అప్పీలు చేయబడిన ఆర్డరు దానంతట అది రద్దుకావాలని నా అమెండ్‌మెంట్ అభిప్రాయం

Sri Mir Ahmed Ali Khan —This is a fundamental issue which has already been explained, that the right of appeal to the court is not acceptable

Sri A Venkateswara Rao —That is not the amendment

Sri Mir Ahmed Ali Khan —Mr Subbiah just said that instead of right of appeal to the Government it should be to the court So, that is not agreed I am sorry

مسس ریپریزنٹیشس کے تعلق سے آپ نے جو فرمایا ہے میں اس تعلق سے کہونگا کہ مسس ریپریزنٹیشن اگر ہو تو آفیسر بھی آخر ہیومن نیچر کس ہے انکو دھوکہ ہوسکتا ہے۔ اسکی اصلاح کرنے کیلئے اسے اپیل کے رکھنے میں کوئی امر مانع نہیں ہے۔

شری اے۔ وینکٹیشور راو — میرا ایک اور امنڈمنٹ ہے وہ یہ کہ آرڈر جو پاس کریںگے اسکے کمیونیکیشن کے لیے لامتناہی سلسلہ کب تک جاری رہیگا۔ اسلئے ۱۰ دن کے اندر آرڈر پارٹیز کو پہنچ جانا چاہئے۔ کم از کم اس امنڈمنٹ کو منظور کرلیجئے۔

Temporary Chairman —The question is –

Sri A Venkateswara Rao —He may accept the amendment.

Temporary Chairman —No, he is not accepting,

Sri Tenneti Viswanadham —He is already accepting, he is in the process (*Laughter*)

Temporary Chairman —The question is

"In sub-clause (2)(a) of clause 3 delete the word 'misrepresentation' "

The amendment was negatived.

Temporary Chairman —The question is –

"Add the following at the end of sub-clause (3) of clause 3 —
'within a period not exceeding fifteen days' "

The amendment was negatived

Temporary Chairman —The question is—

"In sub-clause (4) of clause 3 for the word 'Government' substitute the words 'District Judge' "

The amendment was negatived

Temporary Chairman —The question is—

"In sub-clause (4) of clause 3 for the words 'appeal to the Government, and the Government may make such order as they may think fit and substitute the words 'appeal to the District Judge whose decision shall be final' "

The amendment was negatived

Temporary Chairman —The question is—

"Add the following at the end of sub-clause (4) of clause 3 —

'within two months failing which the order appealed against shall become null and void' "

The amendment was negatived

Temporary Chairman —The question is –

"In sub-clause (5) of clause 3 for the word 'Government' substitute the words 'District Judge' "

The amendment was negatived

Temporary Chairman —The question is

'That Clause 3 do stand part of the Bill "

The motion was adopted

Clause 3 was added to the Bill

CLAUSE 4

Temporary Chairman The question is
"That Clause 4 do stand part of the Bill"
The motion was adopted
Clause 4 was added to the Bill

CLAUSE 1

Temporary Chairman —There is a Government amendment given notice of by hon Minister for Home

Sri Mir Ahmed Ali Khan —Sir, I beg to move
"For the figure '1963' substitute the figure '1964' "
Temporary Chairman —Amendment moved

PAUSE

The question is
'For the figure '1963' substitute the figure '1964' "
The amendment was adopted
Temporary Chairman —The question is
"That Clause 1, as amended, do stand part of the Bill"
The motion was adopted
Clause 1, as amended, was added to the Bill.

PREAMBLE

Temporary Chairman —There is a Government amendment given notice of by the hon Minister for Home

Sri Mir Ahmed Ali Khan —Sir, I beg to move

" In the enacting formula for the word 'Fourteenth' substitute the word 'Fifteenth "

Temporary Chairman —Amendment moved (Pause)

Temporary Chairman —The question is

" In the enacting formula for the word 'Fourteenth' substitute the word 'Fifteenth '

The amendment was adopted

Temporary Chairman —The question is

" That Preamble, as amended, do stand part of the Bill "

The motion was adopted

Preamble, as amended, was added to the Bill

Sri Mir Ahmed Ali Khan —Sir, I beg to move

" That the Andhra Pradesh Cinemas (Regulation) Amendment Bill, 1963, be read a third time "

The motion was adopted

ANDHRA PRADESH IRRIGATION (CONSTRUCTION AND MAINTENANCE OF WATER COURSES) BILL, 1964, AS REPORTED BY THE REGIONAL COMMITTEE

Sri N Ramachandra Reddy —Sir, I beg to move

" That the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964, as reported by the Regional Committee be read a second time "

Temporary Chairman —Motion moved

(శ్రీ ఎ రామచంద్రారెడ్డి — అధ్యక్షా, నీటి పారుదల, పంటకాల్వల నిర్మాణం దానికి సంబంధించిన బిల్లు మనముందు ఉన్నది ఈ బిల్లును లోగడ మనం రీజియనల్ కమిటీకి పంపాము వారైనా దీర్ఘంగా చర్చించి దీనికి ఒక స్వరూపం ఇచ్చి రైతాంగానికి మేలు కలిగించే విధంగా అమెండ్ చేసి పంపుతారని ఆశించాము కాని ఆ విధంగా జరగలేదు అయితే వారు అక్కడక్కడా కొన్ని పదాలు మార్పుచేసి ఉన్నది ఉన్నట్లుగా పంపారు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రైతాంగంపైన ఎంతటి పన్నుల భారం ఉన్నదో ఇప్పుడు వివరించి చెప్పవలసిన అవసరం లేదు మొత్తం భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంతటి పన్నుల భారం మన రాష్ట్రంలో ఉన్నది రెండు సంవత్సరాలక్రితం నూటికి నూరుపాళ్లు భూమిశిస్తు పెంచుతూ చట్టం చేశారు అంతకుముందు Betterment Tax Act చేశారు తరువాత Non Agricultural Land Tax Act చేశారు మొత్తం ఈ చట్టాలన్నీ దృష్టిలో పెట్టుకుని చూస్తే ఏ ఇతర రాష్ట్రంలోనూ లేనంత పన్నులభారం మన రైతాంగంపై ఉన్నది ఇప్పుడు మళ్లీ ఈ బిల్లు తెచ్చారు ఇలాంటి చట్టాలు భారతదేశంలో ఇతర రాష్ట్రాలలో ఉన్నవా అంటే మొన్న రీజియనల్ కమిటీ

ముందు రెవిన్యూ మినిస్టరుగారు చెబుతూ—ఇదివరకు హైదరాబాదులో 1957 ఫసలీలో ఒక చట్టం ఉన్నదని, దానిక అనుగుణంగా ఇది చేశామని చెప్పారు కాని 1957 ఫసలీలో చేసిన ఆ చట్టం పేపరుమీద ఉన్నది, ఎక్కడాగాని అది అమలు పెట్టినా రైతాంగంపై ఆ భారం పడలేదని ఘంటాపదంగా చెప్పగలను ఇతర రాష్ట్రప్రభుత్వాలు ఇలాంటి చట్టాలు చేశాయని, దానివల్ల ఇంత ఆదాయం వచ్చిందని, ఈ ప్రభుత్వానికికూడ ఇంత లోటుబడ్జెటు ఉన్నదినుక ఖజానాలో పైసలు లేవు దివాళా తీసిందని, రైతులపైన పన్నుభారం వేస్తున్నామని—ఆ విధంగా చెప్పేబదులు 1957 ఫసలీలో చట్టం చేశారని, దానిని మొత్తం ఆంధ్రప్రదేశ్ కు వర్తింపజేసే ఉద్దేశంతో తెచ్చామని అంటున్నారు—ఇదివరకు తెలంగాణాలో ఉన్న చట్టమే ఇప్పుడు మొత్తం ఆంధ్రప్రదేశ్ కు వర్తింపజేయాలనే ఉద్దేశ్యంతో యీ బిల్లు తీసుకువచ్చినట్లు ఆబ్జక్టస్ అండ్ రీజన్స్‌లో చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ ఒక ప్రాంతంలో రైతులకు మేలు కలిగించే చట్టం ఇంకో ప్రాంతానికి వర్తింపజేసే చట్టం తేలేదని నేను ఘంటాపథంగా చెప్పగలను తెలంగాణాలో రైతులకు మేలు కలిగించే చట్టం, ఆంధ్ర ప్రాంతంలోని రైతాంగానికి మేలు కలిగించటానికి విస్తరింపజేస్తూ చేసిన శాసనం ఇంతవరకూ లేదు ప్రభుత్వానికి అదనంగా డబ్బు వచ్చే చట్టాలను మాత్రం మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటకు వర్తింపజేయటానికి ప్రయత్నం చేస్తున్నందుకు నేను విచారం తెలుపుతున్నాను రైతాంగంపైన మోయరాని పన్ను భారాన్ని వేసేదానికి అధికారం యీ బిల్లుద్వారా ప్రభుత్వం తీసుకొంటున్నది రైతాంగాన్ని దెబ్బతీసే అంశాలు యీ బిల్లులో అనేకం ఉన్నవి 100 ఎకరాలలోపు ఆయకట్టు ప్రాంతాలలోని వాటర్ సోర్సెస్-చెరువులు కాలవల నిర్మాణం ఖర్చు అంతా ఆ ఆయకట్టులో ఉండే రైతులే భరించాలని యీ బిల్లులో ఒక అంశం ఉంది కేవలం వాటి నిర్మాణం ఖర్చు మాత్రమే కాదు, ప్రతి సంవత్సరం వాటికయ్యే రిపేరింగ్ ఖర్చుకూడ అక్కడి రైతులే భరించాలని ఇందులో ఉంది ఆ చెరువుల కాలవల మరమతు బాధ్యత కూడ ఆ రైతులపై విధించారు ఎవరైనా రైతులు తమ యొక్క ఆర్థిక ఇబ్బందులవల్ల ఆ బాధ్యత తీసుకోకపోతే వారి భూములకు నీరు సప్లయి చేయటం మానివేస్తారన్నమాట ఆ చెరువు క్రింద ఉన్న రైతులు ఆ చెరువు రిపేరు చేసుకోకపోతే, సీటిపారుదల అధికారి మొత్తం ఆ ఆయకట్టు క్రింద ఉన్న రైతులందరికి నీరు సప్లయిచేయటం మాని వేస్తారు భూములలో పంట బాగా పండె సమయంలో నీరు ఇవ్వకపోతే ఆ పంట అంతా ఎట్లా దెబ్బతింటుందో నేను వేరే చెప్పన క్కరలేదు దాని వల్ల ఎంత నష్టమవుతుందో ఆలోచించండి రైతులు తమపొలాలలో నుండిపోయే కాలవలు చేసుకోకపోతే నీటి పారుదలశాఖాధికారి ప్రభుత్వ ఖర్చుతో ఆ కాలవల నిర్మాణం చేసి, ఆ ఖర్చు ఎంత అయిందో ఆ డబ్బు కలెక్టర్‌కు చెబితే, కలెక్టర్ లాండ్ రెవిన్యూ ఎరియర్స్ వసూలుచేసే విధంగా, ఆ ఖర్చు ఆ రైతులనుండి వసూలు చేయాలని యీ బిల్లులో ఉంది రైతుల చర, స్థిరాస్తులను వేలం వేసి

అయినా సరే ఆ ఖర్చు వసూలు చేయాలని ఉంది. అంతేగాక, ఆ కాలవలుపోయే ప్రదేశం ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ, ఆ భూమి ఆ రైతులు ఉచితంగాఇవ్వాలి, ఉచితంగా ఇవ్వకపోతే ఆ భూమిలాండ్ ఎక్విజిషన్ యాక్టుప్రకారం కలెక్టర్ ఎక్వయిర్ చేస్తారు ఆ యాక్టు ప్రకారం కాంపెన్సేషన్ ఇవ్వటం అవసరం అయినప్పటికీ-లాండ్ ఎక్విజిషన్ యాక్టుప్రకారం భూమి ఎక్వయిర్ చేసి, దానికి కాంపెన్సేషన్ ఇవ్వకుండా, ఆ భూములనుండి కాలవలు తీసే విధంగా యీ బిల్లులో ఒక క్లాజులో ఉంది కాలవల ప్రవ్వకానికి అయ్యే సర్వే, కాలవల ప్రవ్వకం, వాటికి సంబంధించిన సిబ్బందికి ఖర్చు, ఆ కాలవలు మరమత్తు చేసినపుడు ఆ ఖర్చు అదంతా ఆయకట్టుదారులు రైతులు భరించాలని ఉంది, ఆ ఆయకట్టునుండి డ్రయినేజ్‌గాని, రోడ్స్‌గాని, కాలవలుగాని పోతే-వాటి నిర్మాణం మెయిన్‌టెనెన్స్ చేసే బాధ్యత రైతుల పైన వేశారు అంతేగాదు 1963 ఏప్రియల్ ఒకటవతేదీ నుండి యీ చట్టం అమలులో వచ్చేంతవరకు ప్రభుత్వం ప్రవ్వించి చెరువులు, కాలవలకు అయిన ఖర్చుఅంతా, యీ చట్టం అమలు అయిన తర్వాత ఆ ఆయకట్టులోని రైతులనుండి నిర్బంధంగా-లాండ్ రెవిన్యూ ఎరియర్స్ వసూలు చేసే విధంగా-వసూలు చేయాలని ఇందులో ఉంది అంటే, యీ బిల్లు 1963 ఏప్రియల్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వచ్చినట్లుగా లెక్కకట్టి అప్పుడు కట్టిన చెరువులు, ప్రవ్వించి కాలవలు క్రింద ఉన్న ఆయకట్టుదారుల నుండి ఆ ఖర్చులు వసూలుచేయాలని అనటం సరైనదికాదు ఈ చట్టానికి సంబంధించి ప్రభుత్వం చేసే నియమాలుబట్టి అయకట్టుదారులు, రైతులు ఏ కోర్టుకు వెళ్లటానికి వీల్లేదని చెప్పే అధికారము కూడ ప్రభుత్వం తీసుకొంది నీటి పారుదల అధికారికి లంచం ఇవ్వని ఫలితంగా అతను ఎక్కడైనా "మీరు ఆ చెరువు మరమత్తు చేయలేదు, ఆ కాలవ మరమత్తు చేయలేదు" అని చెప్పి నీరు ఇవ్వటం ఆపివేస్తే, దాని వల్ల రైతులకు కోట్ల రూ నష్టం వచ్చినా, ఆ రైతులు కోర్టుకు పోవటానికి వీలు లేదన్నమాట ఆ రైతులు కోర్టులో దావా వేయటానికి వీల్లేదని చెప్పే అధికారం యీ బిల్లులో ప్రభుత్వం తీసుకొన్నది ఈ బిల్లు అధికారోత్పత్తికి చాలా ఆటంకం కలిగించేదిగా ఉంది మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో యీ నాడు ఉన్నంత ఆహార సంక్షోభం ఇంతకు ముందెప్పుడూ చూడలేదు ఈనాడు ప్రజలు గంటలకొలది దుకాణాలముందు నిలబడి తిండిగింజలు దొరకటంలేదు అటువంటి దశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతాంగంపై పన్నులభారంపెంచే ఆర్థికభారంపెంచే యీ బిల్లును ఎందుకు తెచ్చిందో అర్థం కావటంలేదు ఇప్పటికే రైతులపైన బెటర్‌మెంట్ చార్జెస్ భారం ఎక్కువగాఉంది కాబట్టి ప్రభుత్వం యీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను ప్రభుత్వం ఈబిల్లు ఉపసంహరించుకోకపోతే కనీసం యీ బిల్లును సెలెక్ట్‌కమిటీకి పంపించాలని కోరుతున్నాను సెలెక్ట్‌కమిటీ సభ్యులు రైతులవద్దకు వె రైతులు యీ బిలుకు సాగతం యిమన్నారో లేదో తెలుసుకొని, యీ

బిల్లుపై ప్రజాభిప్రాయం తెలుసుకొనిన తర్వాతనే యీ బిల్లుకు సమగ్రరూపం యిస్తే బాగుంటందని చెబుతున్నాను మొదలు నేను ప్రభుత్వాన్ని యీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను ఉపసంహరించుకోటానికి ప్రభుత్వానికి సంకోంచగా ఉంటే, దానిని సెలక్ట్‌కమిటీకి పంపిచాలని కోరుతున్నాను

శ్రీ పి రాజగోపాలనాయుడు — అధ్యక్షా, ఈ బిల్లును మొట్టమొదట ప్రవేశపెట్టినప్పుడు పార్టీ లీడర్స్‌ను సమావేశపరచి, మినిస్టర్ గారు చర్చించినారు, అప్పుడు వారు చెప్పింది ఏమంటే — ప్లానింగ్ కమీషన్‌వారు నిర్భంధం చేస్తున్నారు ఇప్పుడు మనం బిల్లు పాస్‌చేయకపోతే వారు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు డబ్బు ఇవ్వరు, అని చెప్పినారు అప్పుడే మేము దానికి అబ్‌జక్షన్ తెల్పినాము ప్లానింగ్ కమీషన్‌వారు ఇది పాస్‌చేస్తేగాని డబ్బుఇవ్వమని నిర్భంధించటంచేత యీ బిల్లు తీసుకువస్తున్నామని చెబుతున్నారు ఇది మనం ఫండమెంటల్‌గా అబ్‌జక్షన్ తెలపవలసిఉంది ప్లానింగ్ కమీషన్‌వారు ఏ సూచనలయితే చేస్తున్నారో, ఏదైతే నిర్భంధం చేస్తున్నారో అది తప్పు అని సులభంగా చెప్పవచ్చును నాగార్జునసాగర్ ప్రాజెక్టుకట్టటానికి మొదట ఎస్టిమేషన్ ఎంత వేసినారు ఎస్టిమేట్ వేసిన తర్వాత ఆడబ్బు త్వరగా ఇచ్చిఉంటే, యీ ప్రాజెక్టుఎప్పుడో పూర్తిచేసేదానిక వీలుఉండేది కాని అలా చేశారా, చేయలేదు చేయకపోగా, సుమారు 50 కోట్లరు లు ఒరిజినల్ ఎస్టిమేషన్ పెరిగింది అలా పెరగటానికి బాధ్యులు ఎవరు? నిజానికి యీ దేశంలో ఆహారసమస్య సత్వరం పరిష్కారం కావాలనే ఆలోచన కమీషన్‌కు ఉన్నట్లయితే (ప్లానింగ్ కమీషన్ అని నేను ఎందుకు అంటున్నానంటే ప్లానింగ్ యీనాడు దేశంలో ప్రభుత్వం లేదు, ప్రభుత్వం చేస్తున్నది యీనాడు ప్లానింగ్ కమీషన్ అందుచేత దురదృష్టవశాత్తు మనం ప్లానింగ్ కమీషన్‌ను విమర్శ చేయవలసివస్తున్నది) ఆ ప్రాజెక్టుకు ప్లానింగ్ కమీషన్ సమయంలో డబ్బు ఇచ్చినట్లయితే, యీనాడు యీ బరువు రైతులపైన మోపవలసిన అవసరం ఉండేదికాదు ప్లానింగ్ కమీషన్‌యొక్క నిర్లక్ష్యంవల్ల యీ దేశంలో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చటంవల్ల, రైతులు ఎంతో భారం మోయవలసిన దుస్థితి యీనాడు దేశంలో ఏర్పడుతున్నది రైతాంగంపై ఇదివరకే టెటర్ మెంట్ లేవీ వేయబడింది దానికే ఎంతో అబ్‌జక్షన్ వచ్చింది అయినప్పటికీ "మీరు కొంత డబ్బు ఇవ్వకపొతే యీ ప్రాజెక్టులు నిర్మాణం చేసుకోవలసింది ఎలా?, త్వరగా మనం అభివృద్ధి చెందాలి, భవిష్యత్‌లో మనవారు బాగుపడాలంటే మనం త్యాగం చేయాలి అని చెబుతూ వచ్చారు ఇప్పుడు బోడెలు త్రవ్వేదానికి కూడ పెచ్చుగా డబ్బు ఇవ్వాలి అంటున్నారు ఇదివరకు 25 ఎకరాలకు అనిఉన్నదానిని ఇప్పుడు 100 ఎకరాలకు పెంచారు దానివల్ల ఎన్ని కోట్ల రూపాయలు రైతులు ఇచ్చుకోవాలో చూడండి ఈ ప్రభుత్వమును ఏమని చెప్పాలో నాకు తెలియకుండా ఉన్నది Central Government ఏమి చెపితే దానికి డిటోగా ఉన్నది Planning Commission ఏది చెపితే దానికి డిటోగా ఉన్నది గాని మరేమీ లేదు ఈ అసెంబ్లీ మొత్తం

ఏకగ్రీవంగా ఒక నిర్ణయం చేసినది నాగార్జునసాగర్ ప్రాజెక్టును Central Project గా treat చేయాలని కాని వారు అంగీకరించడం లేదు మన రాష్ట్రంలోనుంచి షుమారు $7\frac{1}{2}$ లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి బైట రాష్ట్రాలకు పంపాలని అంటున్నది, అది మాత్రం నిర్బంధం ఎందువల్ల అంటే national interest ఆంధ్రదేశంలో ఉన్న పేదవాళ్ళందరుకూడ తినడానికి వీలు లేకపోయినాసరే దీని నంతా యితరరాష్ట్రాలకు తీసుకుపోయి పంచిపెట్టాలనేది national interest కాని ఆ ధాన్యాన్ని అంతా ఎక్కువగా పండించడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కడదామ అంటే అది national interest కాదు State interest Central Government కు కావలసినప్పుడు అది national interest మన రాష్ట్రం నుంచి ఏమైన తీసుకుపోవడానికి national interest మనరాష్ట్రానికి ఏమైన యివ్వవలసి వచ్చేటట్లయితే, లేకుంటే మన రాష్ట్రం మీద బరువును తగ్గించాలనేటట్లయితే అదంతా State interest గాని national interest కాదు దీనికి వ్యతిరేకంగా ఎందువల్ల ఈ ప్రభుత్వం పోరాడడంలేదు? ఎందువల్ల press చేయడంలేదో అర్థంకావడం లేదు మేము వాళ్ళను ఒత్తిడి చేస్తున్నాము, అని A C సుబ్బారెడ్డిగారు ఎన్నోమార్లు చెప్పారు కాని అదంతా మాకు ఏ మాత్రం convincing గా లేదు ఈ నాడు వారు ధాన్యం కావాలి అనేటట్లయితే మేము ఎందుకు యివ్వాలని మీరు ఎందుకు పోరాడడం లేదు మా మీద బరువును తగ్గించమని ప్రభుత్వం ఎందుకు పోరాడడం లేదు ఈ Water Courses Bill తో నిమిత్తం లేకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు డబ్బు యివ్వమని ప్రభుత్వం ఎందుకు చెప్పలేదు రైతులమీద కోటాను కోట్ల రూపాయల బరువును ఎందుకు వేస్తున్నారు? ఈ విధంగా వేస్తున్నందువల్ల ధరలు increase కావా? ధరలు ఎక్కువైనప్పుడు మరల భూస్వాముల పేరు పెట్టి రైతులనుకూడ harass చేసేదానికి ఎందుకు పూనుకుంటున్నారు? ఇది ఒక vicious circle గా తయారవుతున్నది ఈ vicious circle ను ఛేదించాలి అందుకొరకు ఈ Water Courses Bill withdraw చేసి నాగార్జునసాగర్ ప్రాజెక్టును Central Project గా తీసుకోవాలని ప్రభుత్వం తప్పనిసరిగా ఒత్తిడి తీసుకురావాలి, అలా చేయకుంటే వారు డబ్బు యివ్వరు అందువల్ల మనకు నష్టం వస్తుంది కాబట్టి మనం వేసుకుందాము అంటే ఏదో ఒక విధంగా మీరందరు లొంగిపోయి, ఈ రాష్ట్రం యొక్క interest ను ఏమాత్రం ఖాతరు చేయడంలేదని చెప్పవలసి వస్తున్నది ఇది ఆరోపణ కాదు జరుగుతున్నటు వంటి తథ్యం యిది అది ఒకటే కాదు ఎందువల్ల 2½ ఎకరాల నుంచి 100 ఎకరాలకు మీరు పోవలసి వచ్చింది రైతులు ఎక్కువగా సంపాదించుకొని డబ్బు సేకరించుకొని ఉన్నారనా? మన రెవెన్యూ మంత్రిగారికి తెలుసును వారు యిది గవర్నమెంటులో joint responsibility వల్ల తెస్తున్నారని నా ఉద్దేశ్యం లేకుండ ఉన్నట్లయితే ఎల్లాగ తెస్తారు? రైతులమీద interest ఉన్నటువంటివారు ఈ విధంగా 2½ ఎకరాల నుంచి 100 ఎకరాలకు పెంచవలసిన

అవసరం ఏమి ఉన్నది అలాగ పెంచేటట్లయితే షుమారు 3 రెట్లు ఎక్కువగా రైతులు ఖర్చులు పెట్టుకోవాలి గదా? Betterment levy ఏమైన తగ్గిస్తున్నారా? లేదు అలాంటప్పుడు బోదెలు త్రవ్వుకొనేదానికి పెంచు చేయాల్సిన అవసరం ఏమి ఉన్నది? ఇలాగ ఒక నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రిందనే కాదు, ఏ ప్రాజెక్టు కట్టినాసరే దాని క్రింద ఈ రైతాంగం అంతా బోదెలు త్రవ్వుకొనేదానికి ఎక్కువ ఖర్చులు పెట్టుకోవలసిన అవసరం కలుగుతున్నది ఇది చాల నష్ట దాయకమైనటువంటిది కాబట్టి క్లాజువారీ వచ్చినప్పుడు ప్రత్యేకంగా మాట్లాడు కొన్నప్పటికి as a principle మేము వ్యతిరేకిస్తున్నాము ఈ బిల్లును withdraw చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, రోజురోజుకు అభివృద్ధి మాట ఎట్ల ఉన్నా పన్నులరూపంలో అభివృద్ధి మాత్రం చాల అవుపడుతున్నది ఇప్పుడుయింకొక బిల్లు తీసుకువచ్చారు ఇదివరకు betterment tax ఉన్నది ఆ betterment tax తో రైతాంగం చాల అభివృద్ధి అయినారు అని వాటిమీద పన్ను వేయడానికి సూచన చేశారు ఆ betterment tax ఎన్నింటిమీద వేశారు అంటే— 11-10-58 వరకు వేసినటువంటి descriptional works 45 ఉన్నాయి ఆ తరువాత ఎన్నింటికి వేశారో అడిగితే చెప్పడం లేదు బోదికాలవలు రైతాంగమే నిర్మించుకోవాలని యిప్పుడు తీసుకువచ్చిన బిల్లుయొక్క ఉద్దేశ్యం దీనికి ప్రధానకారణం Planning Commission వారు ఒత్తిడి చేస్తున్నారు వాళ్ళు మనకు యిచ్చే డబ్బుకుకూడ అడ్డం వస్తున్నారు యిది లేకపోయినందు వల్ల మేము ఒప్పుకోవడం లేదు అని ఒక్కొక్కసారి Planning Commission చర్యలు చూస్తే నవ్వువస్తుంది ఉదాహరణకు— Madras Government Planning Commission పన్ను వేయమన్నది అని ఒక పన్ను వేశారు దానివల్ల కోటి 50 లక్షలు వస్తుందని Planning Commission అనుకొన్నది Reserve Bank వాళ్ళు యిచ్చినటువంటి statistics లో 6 లక్షలు వస్తుందని అన్నారు కాని అది ఎన్నడూ implement చేయలేదు కనుక యిది లాలూచియా, అసలు నిజమైన దృష్ట్యా అని అనిపిస్తుంది బిల్లు తిసుకురండి ఆ బిల్లు లెక్క ఎంతో నజారత్ ఉన్నదా? లేదా? లేదు Proforma లో tax వేశారు కనుక ఒప్పుకుంటాము అనే పద్ధతితో మన ప్రభుత్వం చేయాలి అనుకునే టట్లయితే వాకు అభ్యంతరం ఏమిలేదు మనం కూడ ఒక statute పంపిస్తే అన్నిరాష్ట్రాల జాబితాలో వేశారా లేదా? వేశారు అయిపోయింది కాని అదికాకుండా యథాతథంగా పూర్తిగా అమలు జరపడానికి వేసేటట్లయితే మనం serious గా ఆలోచించాల్సిన అవసరం ఉంటుంది బోడి కాలవలు రైతాంగం చేసుకోకపోతే ఎవరు చేస్తారు అంటే, అన్ని చోట్ల వీరికోసం ఎదురుచూసినవారు ఎవరూ లేరు రైతాంగం పనిచేసుకొన్నటువంటి బాలాలు ఏవైతే ఉన్నాయో వాటిల్లో వీరికి చెప్పి, అవి వేసేటప్పటికి పంటలుకూడ అయిపోతాయి నీళ్ళు కూడ అయిపోతాయి. వాళ్ళకు ఉన్నంతవరకు వాళ్ళు చేసుకొంటూనే

ఉన్నారు కాని ఎవరైతే చేసుకోలేరో వాళ్ళను గురించి ఈ బిల్లు ఉద్దేశించాము అనే టట్లయితే వాళ్ళమీద ఏవిధమైన భారం వేయబోతున్నారు నిన్న బిరాజ్ సంగతి ఎత్తినప్పుడు యిదే సమస్య వచ్చినది ఇదివరకు గవర్నమెంటు ఖర్చు చేసి వాటికి కావలసిన నీరు యిచ్చే హామీ ఉంది వ్యవసాయం చేసుకొంటూ నీరు తీసుకుంటున్నటువంటి వాటిలో defects ఏవైనా వచ్చేటట్లయితే వాటికి మళ్ళీ లక్షరూపాయలు పైన ఖర్చుపెట్టేటట్లయితే betterment tax ఇవ్వము అంటున్నారు Defective వల్ల పంట నష్టమైపోతూఉంటే యివ్వవలెనా లేక అదనంగా పంట పండినందువల్ల వచ్చే ప్రయోజనం ప్రత్యేకంగా ఉంటే ఉండాలా? నేను గోదావరి బారేజి సందర్భములో చెపుకున్నాను గోదావరిబారేజికివారు ఏమిచెపుతున్నారు? అవి పడిపోతున్నాయి Wells దెబ్బ తిన్నట్లుఉన్నాయి గోదావరిబారేజి మళ్ళీదానిని protect చేసుకోకపోతే ప్రమాద స్థితిలో ఉన్నాము ప్రమాదం ఇవ్వాళ వస్తుందా రేపు వస్తుందా? అనే దానిలో తేడా ఉండవచ్చు దానికి betterment tax advance యిచ్చేటట్లయితే మేము ప్రారంభిస్తాము అంటున్నారు Betterment tax advance యివ్వలేరు అనుకోండి అదికొట్టుకు పోవడమే కొట్టుకు పోయిన తరువాత కట్టినప్పుడు వచ్చిన దానికి Betterment tax అడుగుతారా? ఇదివరకేపన్నులు చెల్లించారు గోదావరి, కృష్ణ ఆనకట్టలమీద యిదివరకు accounts maintain చేసేవారు గోదావరి ఆనకట్టమీద, కృష్ణఆనకట్టమీద పెట్టిన డబ్బు 3 రెట్లు, 4 రెట్లు తిరిగి వచ్చినదని మన accounts చెబుతున్నాయి అదిమీకు కావాలంటే నేను ఒక పూట చూపిస్తాను ఉన్నాయి Madras Government, Andhra Government ఉన్నంతవరకు accounts maintain చేస్తూవచ్చారు Budget లోనే యిస్తూ వచ్చారు ఇప్పుడుమనకు Capital accounts లేదు ఏదీలేదు Planning లో ఎన్ని కోట్లు ఖర్చుచేస్తున్నారో? అంతకు ముందు 15 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే ప్రతి departmentకూడannual reports administration reportsఅన్నీతుచ్ఛంగా యిచ్చే వాళ్ళు ప్రతివిషయంతెలిసేది ఇవ్వాళ మద్రాసుగవర్నమెంటుఆంధ్రప్రదేశ్‌గవర్నమెంటు రెండు కలిసి 460 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో 220 కోట్లు ఖర్చు చేస్తూ ఉంటే ఏ department కు సంబంధించినటువంటిది ఏమి జరుగుతున్నదో తెలుసుకొనే అవకాశం లేనటువంటి పరిస్థితులు కలుగుతున్నాయి Administration reports లేకుండా పోతున్నాయి capital accounts దేనికి పెడుతున్నారు దేనిక్రింద ఏఖర్చుచేస్తున్నారో చెప్పక, చూపించకపోయినట్లయితే దేనికి పెడుతున్నారు? overall గా పెడుతున్నాము దానిని గురించి ఆలోచిస్తే ఎట్లా అనేవాదన తీసుకువస్తున్నారు ఇది Andhra Pradesh Irrigation Construction and Maintenance of Water Courses ఇది మద్రాసు వారు యిదివరకే చేశారు నాకుతెలుసు మద్రాసు గవర్నమెంటు 1989 సంవత్సరంలో చేసినది ఆ బిల్లు వాళ్లుచేశారు మనంచేయలేదు మనంవెనకబడి యున్నాము అని అడుగుతూ ఉంటారు ఊరికే ఈ బిల్లు చేసేటట్లయితే మాదగ్గరకు రావడం

దేనికి ? Bill pass అయిందని వ్రాసి పంపివేయండి దానిని అమలు జరిపే బాధ్యత లేకపోయినట్లయితే మాకేమి అభ్యంతరంలేదు సంతకాలు చేస్తాము పంపించండి కాని అలాకాదు, ఆ మరు రోజునుంచి ఏమి చేయాలి ? మొట్ట మొదట బిల్లు తీసుకు వచ్చినప్పుడు 25 ఎకరాలు పెట్టారు దీనిలో 150 ఎకరాల వరకు ఉండాలని మేముఅడిగాము 100 ఎకరాలకు ప్రభుత్వంఒప్పుకుంటున్నాము అన్నారు వంద ఎకరాలకు యిక్కడ ఒప్పుకున్నాం అంటున్నారు వంద ఎకరాల క్లాకుకు నీరు యిచ్చేందుకు గవ్నమెంటు జవాబుదారీ వహిస్తుంది ఆ తర్వాత, యింటర్నల్‌గా వుండే డిస్ట్రిబ్యూషన్‌కు మాత్రం ప్రభుత్వం బాధ్యత వహించదు అనేది యీ బిల్లు ఉద్దేశం ఇక ఆ యీకట్టుదార్లలో వచ్చేతగాదాలు మీకుతెలియనివికావు అన్నదమ్ములున్న తగాదావస్తే వారిద్దరూ ఒప్పుకోరు ఇంక ఎవరుచేయాలి ? అప్పుడు గవర్నమెంటు తీసుకోవాలి మహాత్మా గాంధీ పుట్టిన రాజ్యం యిది ఆ మహానుభావుడు మట్టిని కూడా బంగారం చేసే వాడు ఇవాళ యీ ప్రభుత్వం బంగారం పట్టుకున్నా మట్టి అవుతుంది ఎందువల్ల ? లంచం తీసుకోవడం పెరిగి పోయింది, inefficiency, కాగితాలు కదలవు, అందువల్ల బంగారం పట్టుకున్న యిప్పుడు మట్టి అయిపోతుంది మీరు చెయ్యికపోతే మేము చేస్తాం అంటున్నారు కాని ఆచరణలో అది ఏవిధంగా వుంటుందో చూడండి నాకుబాగా గుర్తు ఒకచిన్న item గూర్చి చెబుతాను మాకు జిల్లా కలెక్టర్ పాయ్ ఒక చిన్న డామ్ 80 వేల రూపాయల ఖర్చుతో కట్టిన దాని రిపేర్సు కొరకు ఎస్టిమేషన్ వేయవలసివచ్చింది గవర్నమెంటు దానిని takeup చేసి ఆ ఖర్చులు కిస్తులద్వారా రైతులమీద వసూలు చేస్తామన్నారు ఆయనగారువచ్చి కాగితాలు చూస్తే 50 వేలకు ఎస్టిమేషన్ వేసి ఉన్నది 50 వేలు ఎట్లా అవుతుంది, 80 వేలతో కట్టినదానికి 50 వేలు రిపేర్సుకు కావడం ఏమిటి, యింత అవసరంవేదు దీనిని మైనర్ యిర్రిగేషన్ డిపార్టుమెంటుకు పంపిస్తే బాగుంటుందని అన్నారు మైనర్ యిర్రిగేషన్ డిపార్టుమెంటుకు పంపితే వారు 15 వేల రూపాయలు సరిపోతుంది అన్నారు అదివరకు సెంట్రల్ గవర్నమెంటు ఇర్రిగేషన్ డిపార్టుమెంటు 45 కోట్ల రూపాయలు వరసగాయిస్తామని దీనికి ఎస్టిమేట్ వెయ్యమంటే 6 లక్షల 85 వేల రూపాయలు అని వ్రాశారు కావాలంటే వివరాలుచెబుతాను చూడమనండి తళ్లూరు, సత్తెనపల్లి తాలూకా, రాజుపాలెం క్లాకులోవున్నది 6 లక్షల 85 వేల రూపాయలు వేశారు ఇంతపెద్ద ఎస్టిమేషన్ వేశారు నేను యీమాట ఎందుకు చెబుతున్నానంటే— మేముచేసుకోలేక, మీరు జవాబుదారీగనుక మిమ్మల్ని చెయ్యమంటే మేము ఎస్టిమేషన్ వేస్తాం, అదంతా మీవద్ద వసూలు చేస్తాం, అని 6 లక్షల 88 వేల రూపాయలువేస్తే యింకావేస్తే అక్కడ బ్రతక నక్కరలేదు ఆపొలాలన్ని అమ్మేసుకోవాలి ఇది ఆచరణలో ఏ విధంగా వస్తుందో చెప్పడంకోసం నేనీ విషయాన్ని గుర్తుచేస్తున్నాను ఎన్నాళ్లు ఇంకా యీ పద్ధతిలోనే నడుపుతారు ? ప్రభుత్వం జవాబుదారీగావుండి, నీరుయిచ్చిన

తర్వాత, అది వుపయోగపడుచుకున్నతరువాత డబ్బు అడగవచ్చు అదేమీ కాకుండానే మేము నీరు యిస్తాను తీసుకోండి అంటూ అత్యంత ప్రధానమైన మురుగు కాల్వల విషయమై మాకు జవాబుదారీలేదు అంటారు స్లూయిసెస్ సరిగా వున్నాయో లేవో ఆలోచించరు కావాలంటే local help తీసుకోమంటే అదికాదు లేదు ప్రతిదానికీ డబ్బు యివ్వగుంటారు ముఖ్యమైనవాటికి మాత్రం జవాబుదారీ తీసుకోరు డ్రెయినేజ్ విషయమున్నది ఈ విషయమై ముఖ్యంగా ప్రభుత్వదృష్టికి యీ సందర్భంలో తీసుకురావలసిన అవసరమున్నది ప్లానింగ్ కమిషన్ వారితో చెప్పండి మనమంతా నాగార్జునసాగర్ ప్రాజెక్టు రావలయునకుంటున్నాము ఇవాళకాకపోతే రేపుతప్పక వస్తుంది ఈనాడుగుంటూరుజిల్లాలో దాదాపు ఆరేడు లక్షల ఎకరాలు సాగవుతున్నది రేపు అది వచ్చినతరువాత దాదాపు యిరవై లక్షల ఎకరాలదాకా సాగు అవుతుంది ఇరవై లక్షల ఎకరాలైతే దానికింది వచ్చే డ్రెయినేజ్ ఎంత వుంటుందో ఆలోచించండి ఇప్పుడు ఆరేడు లక్షల ఎకరాలకు వచ్చేదానితోనే ఆ ప్రాంతమంతా ఏమైపోతుందోనని భయపడవలసి వస్తున్నది రేపు అది వచ్చినతరువాత పరిస్థితి ఏవిధంగా వుంటుందో ఆలోచించండి డ్రెయినేజ్‌కు సంబంధించి స్కీము వేసుకొనకపోతే లాభంలేదు ఇంతవరకు అటువంటి స్కీము ఏమీ లేదు ఇరవై లక్షల ఎకరాలుగనుక సాగులోకి వచ్చినట్లయితే డ్రెయినేజి ప్రమాదం ఎంతగా వుంటుందో ప్రభుత్వం గమనించినట్లు లేదు ఈనాడు అయిదారు లక్షల ఎకరాలు సాగులో వున్నప్పుడే దానిని సర్దుబాటు చేసుకోలేకపోతున్నాము ఒక స్కీమును వేసుకుని యీ కార్యక్రమాన్ని చేపట్టకపోయినట్లయితే అప్పుడు వచ్చే ప్రమాదమును అరికట్టలేక చాలా బాధపడవలసి వస్తుందని నేను పదేపదే చెబుతున్నాను అవేమీ ఆలోచించకుండా రిగ్రెసివ్‌గా తీసుకువచ్చేవాటివలన మనం ముందు ముందు చాలా నష్టపడవలసి వస్తుందని మరొకసారి మనవిజేస్తున్నాను తగినంత కన్సెషన్స్ యిస్తున్నాముగదా అనవచ్చు ఇదేవిధంగా వుంటుందంటే నెత్తిమీద మోయలేనంత బరువు పెట్టి మేము కుడి భుజంమీదనుండి ఎడమ భుజంమీదకు మార్చుకొనడానికి సహాయం చేస్తున్నాము గదా అనడంలా వుంటుంది దీనివలన ఏమీ కాదు అందువలన, యీ స్పిరిట్ ఆఫ్ ది బిల్ న్యాయమైనది కాదని మనవిజేస్తున్నాను మాకు ఎక్కడినుండో వత్తిడి వస్తుందికాబట్టి చేయక తప్పదు అనడం అసలు న్యాయం కాదు అసలు మనం వుంటున్నది ప్రొవిన్షియల్ గవర్నమెంటులోనా, ఫెడరల్ గవర్నమెంటులోనా, యూనిటరీ గవర్నమెంటులోనా? ఈ విషయాన్ని మనం జాగ్రత్తగా ఆలోచించాలి మనం నివసిస్తున్న పరిస్థితులు మన ప్రభుత్వముయొక్క స్ట్రక్చర్, ప్రజలయొక్క అభివృద్ధి, అన్ని విషయాలనూ దృష్టిలో పెట్టుకుని పరిపాలన చేయవలసి వుంటుంది. యూనిటరీ వ్యవహారం వైన వుండి వత్తిడి తీసుకువస్తున్నది కాబట్టి మేము యీ విధంగా చేయక తప్పదు అనడం సరికాదు ఒక రూలు కావాలంటే దొరకదు ఎక్కడ వుంటుందో తెలియదు ఎవరిని అడిగినా చెప్పరు

కాపీ దొరకలేదు అదేదో ఇంగ్లీషురాజ్యంలో ఎవరో కొందరు కూర్చుని ఆలోచించుకుని చేసుకుంటూ పోతున్నట్లు అనిపిస్తుంది అన్ని రూల్సు అందరికీ అందుబాటులో వుండేవిధంగా చేయాలని మనవిజేస్తున్నాను ఇంత రిగ్రెసివ్‌గా వుండే బిల్లును తీసుకురావడంమాత్రం న్యాయం కాదని మనవిజేస్తున్నాను

(Mr Deputy Speaker in the Chair)

శ్రీ పి వి రమణ — అధ్యక్షా, ఈ బిల్లు అదనంగా పన్ను వేయడంకొరకు ఉద్దేశించబడినట్లుగా భావించవలసివస్తున్నది అందువల్ల మొత్తం బిల్లును వ్యతిరేకిస్తూ యిందులో వున్న ఒకటి రెండు విషయాలగురించిమాత్రం చెబుతాను మొత్తం బిల్లునుగూర్చి కాకపోయినా యిందులో ఒకటిరెండు క్లాజులుమాత్రం పరిశీలిస్తే సరిపోతుంది యిది ఆచరణలో ఎంత గందరగోళమైన పరిస్థితికి తీసుకువెళ్ళడానికి అవకాశముందో డెఫినిషన్స్‌లో—'and it is not at the cost of the Government'—అని వ్రాశారు గవర్నమెంటు తాలూకాలు, గ్రామాలు యిదివరకు ఏవిధంగా వున్నప్పటికీ, ఎస్టేట్సు అబాలిషన్ జరిగిన తరువాత, గవర్నమెంటు హోండోవర్ చేసుకున్నతర్వాత అనాటినుండి యీనాటివరకు సక్రమంగా మెన్‌టెనెన్స్ లేని ఛానెల్స్ అనేకం వున్నాయి అలాగే మెయిన్ ఛానెల్‌నుండి వేరెలుగా త్రవ్వుకునే సైడు ఛానెల్స్ విషయముకూడా వున్నది అందువలన యిది పొలాలకు వేరెకాల్వలు తీసుకొనేదానికికూడా వర్తిస్తుందా? ఎందుకంటే — కొంతభాగముదాకా పొలానికి సంబంధం లేకుండా వచ్చి ఆతరువాత పొలాలగుండా వెళ్ళే కాల్వలు వున్నవి రెండువందలనుండి నాలుగువందల ఎకరాలకు సంబంధించిన్నవి కాల్వలుకూడా వున్నవి అందువలన ఇది ఏవిధంగా చేయబోతున్నారు, వేటికి సంబంధించినంతవరకు చేయబోతున్నారు ఆ వివరాలన్నీకూడా స్పష్టంగా చెప్పవలసి వున్నది వంద ఎకరాల లోపలవరకు యిది వర్తిస్తుంది ఆపైన వుంటే ప్రభుత్వం చేస్తుంది క్లాజు మూడులో బ్లాక్సుగా నిర్ణయించే విషయంగూర్చి చెబుతున్నారు ఇవాళ ఒకకోర్సుక్రింద వున్నవి రేపు ఏవిధంగా వాటిని చేస్తారో తెలియదు నాలుగువందల ఎకరాలుంటే రేపు నాలుగు బ్లాకులుగా విభజించవచ్చును ఇప్పుడున్న ఏర్పాటుకు అప్పటి కోర్సుప్రకారం చేసే విభజనకు కొంత తేడావచ్చి వారికి అసౌకర్యం కలిగే ప్రమాదంకూడా వున్నది అంటే 240 ఎకరాలు వున్నవారు తప్పనిసరిగా యీ ఖర్చులను తామే భరించవలసివస్తుంది ఇప్పుడు రెవిన్యూ రికార్డులలో అయివున్నవారి ప్రకారం చేస్తాము అంటే ఆ మేరకు తీసుకుంటాము అంటే సమస్య వుండదుగాని యీనాడు మళ్ళీ కొత్తగా బ్లాకులను నిర్మాణం చేస్తాం అంటే అది తప్పనిసరిగా యింకొకపద్ధతిలో వెడుతుందని మనవిజెస్తున్నాను

అలాగే లాండ్ ఎక్విజిషన్ విషయమున్నది ఆ ఖర్చులన్నీకూడా వీరిపైనే వేసేస్తాం అనడం న్యాయంకాదు దీనిక చాలా ఖర్చులు అవుతాయి ఎక్విజిషన్‌కు సంబంధించిన ఆఫీసర్సు, సర్వే సబ్ డివిజన్స్‌వారి లీవ్ శాలరీస్, పెన్షన్ శాలరీస్ యీ ఖర్చులన్నీ రైతాంగంపైనే రుద్దే పరిస్థితి వచ్చేట్లు యిందులో స్పష్టంగా

కనబడుతున్నది ఇది న్యాయంకాదు ఇందులో ఎటువంటి ఖర్చులు వస్తాయో ప్రభుత్వానికి తెలియనిదికాదు

కాల్వ వేయడమేగాక మెయిన్ కెనెల్ కూడ వుంది ఇవంతా రైతునుంచి వసూలు చేయాలంటే రైతు అదనంగా పంట పండించడమంటే ఎట్లాగున్నా భూమి అమ్మితేనేగాని ప్రభుత్వానికి మూడబ్బు చెల్లించలేని స్థితిలో వుంటాడు క్లాజు 15 లో" anything inconsistent therewith in any other law " అంతవరకు బాగానే వుంది ఒకవేళ ఏ ఆక్టు అయినా దీనికి ఆటంకంగా వచ్చినట్లయితే ఓవర్ రైడ్ చేయడంకోసం ఇది పెట్టుకున్నారు " custom, usage, or agreement for the time being in force or any decree or order of a Court, Tribunal or other authority " ఈనాడు existence లో వున్న కస్టమ్స్, ఉపయోగం, కోర్టుడిక్రీగాని, రైతాంగంలో రైతాంగం అగ్రిమెంటు ప్రాసుకొని డాక్యుమెంటు పుట్టించుకొని దానిద్వారా—అన్నిటినికూడ ఓవర్ రైడ్ చేసి ఇరిగేషను ఆఫీసరుగారు తన యిష్టం వచ్చినట్లు చేయడానికి అధికారం తీసుకోపడం జరుగుతోంది ఏ ఫీల్డులకు నీరు, కాలువ లేదో వాటిని పర్మాటు చేయడానికి అధికారం తీసుకుంటున్నంవరకు బాగానే వుంది కాని, వున్న customs, usage ఖాతరు చేయకుండా చెస్తామనడంలో అర్థం లేదు ఈ క్లాజు ఎందుకు వుండాలోకూడా నాకు అర్థం కావడంలేదు ఇష్టం వచ్చినట్లుగా ఉపయోగించుకొని కొన్నిచోట్ల దర్వినియోగం చేయడానికి పనికివస్తుందేమోననే అనుమానం కలుగుతోంది రైతాంగం యీ భారం భరించే పరిస్థితిలో లేకు కాబట్టి యీ బిల్లును మొత్తంగా అబోజ్ చేస్తూ ప్రభుత్వం దీనిని విత్‌డ్రా చేసుకోవలసిందని కోరుతున్నాను

శ్రీ టి నాగిరెడ్డి — అధ్యక్షా, యీ బిల్లు చూస్తుంటే దేశంలోని ఆర్థిక పరిస్థితులగురించి కనీస పరిజ్ఞానమైనాలేని ప్రభుత్వం తప్ప మరెవ్వరూ యీలాంటి బిల్లు తేరు అనిపిస్తోంది ఈ బిల్లు చివర యిచ్చిన అబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో దీని ప్రకారం అయితేతప్ప భూములకు నీళ్లు పారవని, కోట్ల రూపాయలు ఖర్చుచేసి కట్టిన ప్రాజెక్టులన్నీ వృథా అయిపోతాయని, రైతాంగం నీరు ఉపయోగించుకోవాలంటే యీ చట్టం వుండితీరవలసిందేనని చెప్పారు ఒకటి చదివి వినిపిస్తాను

"It is observed that even after the completion of irrigation projects at enormous cost, utilisation of irrigation potential is slow and that unless the Government ensures untilisation and acquisition of land needed for water courses, the development of the ayacut for the project will be adversely affected "

అది fantastic reason అసలు రైతాంగం నీరు ఎందుకు వినియోగించుకోవడంలేదనేదానిమీద ప్రభుత్వం చేసే వ్యాఖ్యానం చూస్తే ప్రభుత్వానికి అసలు దేశ ఆర్థిక పరిస్థితి తెలుసా అనిపిస్తోంది ప్రభుత్వానికి కనీస పరిజ్ఞానం వున్నదా? ఈ బిల్లు తేవడంవల్ల రైతాంగానికి నీటిని వినియోగించుకునే శాతాన్ని ఎక్కువ చేస్తున్నామా తక్కువ చేస్తున్నామా అనే కనీసమైన యోచనవుంటే ప్రభుత్వం

యీ బిల్లు తీసుకురాను రైతులు నీటిని ఎందుకు వినియోగించుకోవడంలేదు? అది ఎవరికి తెలియని సంగతి? తరతరాలుగా ఎండగారిపోయిన భూములుగల రైతాంగం అప్పులబాధలో మునిగివున్నది ఈనాడు పెట్టుబడి పెట్టుకోలేని స్థితిలో వున్నది నీటిని ఎందుకు వినియోగించుకోవడం లేదంటే ఆ భూమిని సేద్యానికి వీలుగా చేసుకునే శక్తి వారిదగ్గరలేదన్నమాట వారు దురవస్థలో వున్నారు నీటిని వినియోగించుకోకపోవడానికి కారణం ఇదికాదని ప్రభుత్వం ఒక కొత్తకారణం చెబుతోంది రైతాంగానికి నీటిని వినియోగించుకోడానికి తెలివి లేదట అందువల్ల వారినెత్తిన భారం వేయాలంటున్నారు ఈ చట్టం తెస్తే వేరే దిక్కులేక రైతాంగం నీటిని వినియోగించుకు తీరుతుందట ఇదెక్కడి లాజిక్? ఈ బిల్లు వల్ల ఫలితం ఏమిటో నేను మంత్రివర్గానికి చెప్పదలచుకున్నాను దీనివల్ల, అప్పుల పాలైన రైతాంగం మరింత అప్పుల పాలవుతుంది భూమిని సేద్యానికి తీసుకురావడానికి అవస్థ పడుతున్న రైతాంగమును మరింత అవస్థల పాలు చేయడంతప్ప మరొకటి కాదు నాలుగు రూపాయలు ఖర్చు పెట్టి భూమిని తరి సేద్యానికి తెచ్చుకోడానికి శక్తిలేని రైతాంగంమీద మరింత భారం వేస్తున్నారు దీనివల్ల ఎక్కువ పంటలు పండించగలుగుతామనుకుంటున్నారేమో గాని పండించలేరు యిది ఒక విషస్ సర్కిల్ దీనివల్ల ప్రభుత్వం ప్రభుత్వం ద్వారా రైతాంగం, దురదృష్టవశాత్తు, మునిగిపోదలచుకున్నది ప్రభుత్వానికి యిసుమంతైనా రాజకీయ, ఆర్థిక పరిజ్ఞానం వుంటే యీ బిల్లు యీ రూపులో రాదు వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతుంటే యీ బిల్లు తేవడానికి మన ప్రభుత్వానికి బుద్ధి పుట్టలేదు పైనుంచి ప్లానింగు కమిషను వారు పదేపదే తీసుకురమ్మని చెప్పడంవల్ల తెచ్చారేమో అనుకున్నాను ప్రభుత్వం రైతాంగం శ్రేయస్సుకు తెచ్చిందనేది మొట్టమొదటి తప్పు ఇది వాస్తవం కాదు ఇది సహించరాని మోసం రెండవది, తెలంగాణాలోవున్న చట్టం ఆంధ్రప్రాంతంలో లేదు కాబట్టి ఇన్ ది ప్రోసెస్ ఆఫ్ ఇంటిగ్రేషన్ రెంటినీ కలుపుతున్నారట, ఇంటిగ్రేషను పేరుతో ఒకచోటవున్న కష్టం యింకొకచోటకు వంచి యివ్వడం తప్ప ఇక్కడి మంచిని అక్కడకు యివ్వడం అనేది ప్రభుత్వం తన జీవితంలో చేయలేదు ఇక్కడ జీతాలు తక్కువవుంటే అక్కడ జీతాలు తక్కువ చేస్తుంది కాని అక్కడ సౌకర్యాలు యిక్కడకు తేవడానికి ప్రయత్నించదు ఇక్కడి అసౌకర్యాలుమాత్రం అక్కడకు తరలిస్తుంది ఇదీ ఇంటిగ్రేషను ప్రోసెస్ దీనివల్ల ఆంధ్రలోని చెడు తెలంగాణాకు, తెలంగాణా చెడు ఆంధ్రదేశానికి తెచ్చి మొత్తం కలగాపులగంచేసి మొత్తం చెడును కూడగట్టుతున్నారు ప్రభుత్వంవారు చెప్పిన రెండు కారణాలు సవ్యమైనవి కావు ఇన్ని సంవత్సరాలనుంచి రైతులు ప్రభుత్వానికి డబ్బు యివ్వలేదని, యీనాడు కాలవలు త్రవ్వడానికి ప్రభుత్వం దగ్గరడబ్బు లేదని అందువల్ల రైతులదగ్గరనుంచి డబ్బు సంపాదించి ప్రభుత్వం త్రవ్విస్తుందంటే—యీనాడు కంప్లీట్‌గా ప్రభుత్వం దివాళా తీసిందనుకోవాలి ఖర్చు అని ఎందుకు అడుగుతారు? పన్ను అని చెప్ప

కుండా పన్ను వేయడమంత దురదృష్టం యింకొకటి వుండదు పన్ను వేస్తున్నామని చెప్పకుండా చేయడమెందుకు?

"the cost of acquiring the land including the cost of the special staff"

లాండ్ ఖర్చేకాదు కాలవకు భూమి కాంపెన్సేషను యిచ్చి తీసుకుంటారనుకోండి, స్టాఫ్‌కు అయిన ఖర్చు అంతా రైతాంగమే యిచ్చుకోవాలట రైతాంగం యీ యింగ్లీషు పుస్తకాలు చూశారా, వారికి అర్థం అవుతుందా? "the cost of acquiring the land including the cost of special staff, if any employed for the purpose" సందు దొరికినచోట్లల్లా కొంచెం గిల్లుకుందామనే మనస్థత్వం తప్ప రైతాంగంమీద యీ దాడి ఏమిటి? వాటర్ కోర్సు కట్టుకోమన్నాము ఇందులో ఏమీ మినహాయింపు లేదు "the cost of the works, if any, to be constructed for the passage across the water-course of water or drainage which the water course may intercept and for providing suitable means of communication across it wherever necessary" దేనిమీద పడిపోవాలనేది ఇంజనీర్సు డిసైడ్ చేస్తే—ఆ వంతెనలు లేకపోతే అండర్ గ్రౌండ్ పాసేజ్, మీన్స్ ఆఫ్ కమ్యూనికేషన్ వుంటే అది రైతాంగం భరించవలసిందే కన్‌స్ట్రక్షను, మెయిన్‌టెనెన్స్ మొత్తంగా రైతులు భరించవలసిందే పైనలుగా ఒక దివ్యమైన సెంటెన్సువుంది సర్వాధికారాలు చేతిలో పెట్టుకోడానికి దీక్ష వహించిన ఈ ప్రభుత్వం ఒక క్లాజు యాడ్ చేసింది "such other costs as may be prescribed" కరువు కాటకాలు ఉన్న పరిస్థితుల్లో ఎక్కువ పంటలు పండించి ఈ పరిస్థితినుంచి బయట పడదామని ఆదుర్దా, తహతహలాడుతున్న రైతాంగానికి ప్రభుత్వం పెట్టిన బిక్ష యిది దీనివల్ల మూలుగే ఎక్కువ వినబడుతుందిగాని, రైతాంగానికి మేలు కలుగదని చెబుతున్నాను దీనిని అపోజ్ చేయడానికి చాలా కారణాలున్నాయి రేపు యింకొక పది నిమిషాలిస్తే పూర్తిచేస్తాను

Mr Deputy Speaker —The debate will continue tomorrow

The House then, adjourned till half past Eight of the Clock on Saturday, the 28th November 1964